ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త

శుక్రవారం 03, మే 2024 16 పేజీలు


## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలి

ఎన్నికల సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేష్ వ్యాస్



16వ పేజీలో...

# మోగిన పట్టభద్రుల.. నగారా



**ప్రభాతవార్త ప్రతినిధి, మే 2, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

కేంద్ర ఎన్నికల సంఘం గురువారం పట్టభద్రుల ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నల్లగొండ-వరంగల్-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 2 తేదీ నుంచి 9వ తేదీ వరకూ నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్లను స్వీకరించనున్నారు. జూన్ 10వ తేదీన నామినేషన్లను పరిశీలించను న్నారు. ఈ నెల 13 తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఉంది. ఈ నెల 27న పోలింగ్ నిర్వహిం చనున్నా రు. జూన్ 5న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 5న ఫలితాలు వెలువడనున్నాయి. కాగా ఈ నియోజవర్గంలో 4,61,806 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గత ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో పల్లా రాజేశ్వరరెడ్డి విజయం సాధించారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఈ స్థానం ఖాళీ అయ్యింది. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇక ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించేసింది. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ తరుపున తీన్మార్ మల్లన్న పోటీ చేయనున్నారు. 2021లో కూడా తీన్మార్ మల్లన్న పోటీ చేశారు. అప్పట్లో ఆయన రెండో స్థానంలో నిలిచారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తుండటంతో ఆయనకు విజయా వకాశాలు కొంత మేర పెరిగాయి. బీఆర్ఎస్ తరుపున ఈ పార్టీ ఎవరిని నిలబెడుతుందో చూడాలి. బీఆర్ఎస్ నుండి ఎ.రాకేష్ రెడ్డి, పల్లె రవికుమార్‌లతో



2వ పేజీలో...



### నేటి నుండి ఈనెల 8వరకు

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

**నేటి నుండి హోం ఓటింగ్ ప్రారంభం**

**జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, మే2, ప్రభాతవార్త:**

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నేటి నుండి ఈ నెల 8వరకు చేపడుతున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజవకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమన తెలిపారు.గురువారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్

2 లో..

### పాల్వంచలో

## రాకాసి ఎండలు

**47 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు**



**పాల్వంచ క్రైం, మే 2 - ప్రభాతవార్త:**

పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ పట్టణంలో రాకాసి ఎండలు మొదలయ్యాయి. వాతావరణ శాఖ ముందస్తు సూచనలు ఇచ్చిన నేపద్యంలో

2వ పేజీలో...

### దత్తపుత్రుల కోసమే..

# మోదీ పాలన



మధ్యపేజీలో...



**బీజేపీ వ్యతిరేక ముఖ్యమంత్రులను జైళ్లకు పంపుతున్నారు : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

**కమ్యూనిస్టుల స్ఫూర్తితోనే రాజకీయాలు చేస్తున్న : మంత్రి తుమ్మల**

**బీజేపీతో బీఆర్ఎస్ ఒప్పందం ప్రత్యక్షమే : మంత్రి పొంగులేటి**

**కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరు : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

బీజేపి వ్యతిరేక పార్టీల ముఖ్యమంత్రులపై చట్టాన్ని ప్రయోగిస్తున్నారని, ఇప్పటికే ఇద్దరు ముఖ్యమంత్రులను జైల్లో పెట్టారని, మూడో ముఖ్యమంత్రికి నోటిసులు ఇచ్చారని అన్నారు. మూడవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆరెస్టు చేస్తే బీజేపికి పుట్టగతులు ఉండవని సిపిఐ ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గురువారం ఆపార్టీ జాతీయ కమిటీ సభ్యులు భాగం హేమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో నారాయణతో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి భారీ సంఖ్యలో హాజరైన కార్యకర్తలను ఉద్దేశించి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం ఇస్తే హిందువుల మంగళ సూత్రాలను ముస్లిములకు ఇస్తారంటూ మంగళసూత్రంపై నమ్మకం లేని మోడీ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.మతోన్మాద బిజేపి, నిరంకుశ పాలనకు పరాకాష్టగా మారిన టిఆర్ఎస్‌ను ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.తనకు కుటుంబం లేదంటున్న మోడీ దత్త పుత్రులైన అంబానీ, ఆదానీలతో పాటు 29 మంది కార్పొరేట్ శక్తుల కోసమే పాలనసాగిస్తున్నారని ఆరోపించారు.

# నేటి నుండి ఈనెల 8వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి..)

బృందాలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఓటింగ్‌కు ముందే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 85 సంవత్సరాల వయస్సు పైబడివారు, దివ్యాంగులు ఎవరైతే పోలింగ్ కేంద్రానికి రాలేకపోతున్నారో అట్టి వారి దగ్గరకు మనమే వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.హోం ఓటింగ్ విషయమై సంబంధిత ఓటరుకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన సమయానికి ఓటరు అందుబాటులో లేకుంటే, రెండోసారి ముందస్తుగా సమాచారం ఇచ్చి వెళ్లాలన్నారు. హోమ్ ఓటర్ల జాబితా పోటీ చేయు అభ్యర్థులకు ముందస్తుగా షెడ్యూల్‌తో పాటు ఇవ్వాలన్నారు. ఎస్సెన్షియల్ సర్వీసెస్ ఎప్సిఐ, ఇండియన్ రైల్వే,ఫైర్, విద్యుత్, వైద్య ఆరోగ్య, టిఎస్ఆర్టీసి, పౌరసరఫరాలు, బిఎస్ఎన్ఎల్ గుర్తింపు పొందిన మీడియా వారికి పోస్టల్ బ్యాలెట్ కల్పించినట్లు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు వున్న ఎన్నికల విధుల్లో ఉన్నవారికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికేట్ జారిచేసి, వారు విధులు నిర్వర్తించే చోట ఓటుహక్కు వినియోగించేలా చర్యలు చేపట్టామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో పత్రాల పూరింపు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో చేపట్టే జాగ్రత్తలన్నీ చేపట్టాలన్నారు. ఏ రోజు కారోజు పోలైన పోస్టల్ బ్యాలెట్లు, పోల్‌కాని పోస్టల్ బ్యాలెట్లు సంబంధిత సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల,జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, కె.శ్రీరామ్, మదన్‌గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో 2కే 24 జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్

-టెక్నో ఫెస్ట్‌కు హాజరుకానున్న తెలుగు రాష్ట్రాల విద్యార్థినిలు



**కోదాడ రూరల్, ప్రభాతవార్త:** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మే 2,3 తేదీలలో 2కే 24 జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ గాంధీ తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఉభయ తెలుగు రాష్ట్రాల ఇంజనీరింగ్ కళాశాలల నుంచి ఈ ఫెస్ట్‌కు విద్యార్థినిలు హాజరు కానున్నారని తెలిపారు. పేపర్ ప్రజెంటేషన్ పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నో క్విజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫెస్ట్‌కు ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డా.ఎస్.సురేష్ హాజరువుతున్నట్లు తెలియజేశారు. కళాశాల అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ సి.హెచ్.నాగర్జునరావులు మాట్లా డుతూ .. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్ కోదాడ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్‌లతో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభా పాఠవాలు వెల్లడవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెస్ట్ కన్వీనర్‌లు డా.అజాజ్ నరేష్‌రెడ్డి, హెచ్‌వోడీలు రమేష్, స్రవంతి, జనార్ధన్, పీవో కృష్ణారావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హాస్పిటల్ సీజ్

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*




పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రిల్లో జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డా.కోటచలం ఆధ్వర్యంలో అధికారులు బృందం గురువారం తనిఖీలు నిర్వహించారు. హుజుర్‌నగర్ రోడ్డులో గల శ్రీహృదయాలయ వైద్యశాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకుని ఆసుపత్రులను నిర్వహించుకోవాలని, అనుమతులు లేని ఆసుపత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆసుపత్రి రికార్డులు పరిశీలించి పూర్తిస్థాయి అర్హత పత్రాలు సమర్పించేంత వరకు ఆసుపత్రిని మూసి వేయనున్నట్లు తెలిపారు. వైద్యులు తమ అర్హతలను, రిజిస్ట్రేషన్ నెంబర్లను విధిగా ప్రదర్శించాలని, తప్పుడు ధృవ పత్రాలు, అర్హత పత్రాలు సమర్పిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు వ్యాధులను నిర్ధారించి ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేయాలని, దీనికి సంబంధించి ఇటీవల శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. తనిఖీలు నిర్వహించిన అధికారుల బృందంలో డా.నిరంజన్, డా.వెంకటరమణ, డా.కళ్యాణచక్రవర్తి, అంజయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పశువైద్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పశువైద్యాధికారి

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పశువైద్యకేంద్రాన్ని గురువారం జిల్లా పశువూద్యాధికారి ఏ.కుమారస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వేసవిలో పశుపోషణ, పశు యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న నీటి తొట్టెలను వినియోగంలోకి ఉంచుకొని మూగజీవాల యొక్క దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో ఇటీవల నిర్వహించిన గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు పశువైద్య సిబ్బందిని అభినందించారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పశువులకు వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం మండల పశువైద్యాధికారి డా.నాగేంద్రబాబు మాట్లాడుతూ .. మండలంలోని గ్రామాలలో వేసవిలో పాడిపశువుల సంరక్షణ, యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.



## సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

*నడిగూడెం,మే02, ప్రభాతవార్త :*

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండల ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను నియంత్రించేందుకు తోడ్పాడాలన్నారు. ఆర్ఎంపీల శిక్షణకు ఇచ్చే ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికేట్లు ప్రభుత్వం అందజేయాలని కోరారు. గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.శ్రీరాములు, కార్యదర్శి సైదులు, గౌరవ అధ్యక్షుడు వీర బాబు, సత్యనారాయణ, గురుస్వామి, వీరబోయిన సైదులు, ప్రభాకర్, అర్జున్, శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో రాకాసి ఎండలు...

(మొదటి పేజీ తరువాయి..)

గురువారం పాల్వంచలో అత్యధికంగా 47 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో జనం అల్లాడిపోయారు. అధికారికంగా రెడ్‌జోన్‌లో ఉన్నట్లు ప్రకటన ఇచ్చినా కానీ జనం భయపడతారనో ఏమో కానీ 45 డిగ్రీలుగా చూపించారు. కానీ వాస్తవానికి 47 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఉక్కపోత, ఉబ్బరీత, గాలిలో తేమశాతం తగ్గిపోవడం, వేడిగాలులతో జనం అల్లాడిపోయారు. రోహిణికి ముందే రాకాసి ఎండలు మొదలు కావడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో తప్ప ప్రజలు ఎవరూ ఇంటి నుంచి బయటికి రావడం లేదు. కేటీపీఎస్, ఎన్ఎండీసీ, నవభారత్ ఇలా పరిశ్రమలన్నీ పాల్వంచలోనే ఉండటంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ప్రజలు చెప్తున్నారు. దీంతో చిరువ్యాపారులు, షాపుల యజమానులు సైతం మధ్యాహ్నం సమయంలో జనం లేక తమ షాపులు మూసివేయాల్సి వస్తోందని చెప్తున్నారు.

## పార్టీ విజయం కోసం కష్టపడే ఏ కార్యకర్తని బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మర్చిపోదు

**ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి ఓటర్‌ను కదలించి బిఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలి**

**వివిధ సంస్థలు చేసిన సర్వేలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామకు మద్దతు తెలుపుతున్న ఖమ్మం జిల్లా ప్రజలు**

**అమలు కాని హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసింది**

**తెలంగాణ ప్రజలను ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు**

**కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యంతో తెచ్చిన కరువుపై పోరాడుతాం**

కార్పొరేషన్, మే2, ప్రభాతవార్త:





ఖమ్మం కార్పొరేషన్ టూటౌన్ బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ కమిటీ సభ్యులతో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు జిల్లా పార్టీ అధ్యక్షులు ఎంఎల్సి తాతా మధుసూదన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బూత్ కమిటి సభ్యులకు డివిజన్ నాయకులకు కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ విషయాలను దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, టూటౌన్ కార్పొరేటర్‌లు శ్రీవిద్య పగడాల, శీలంశెట్టి వీరభద్రం, దోరపల్లి శ్వేత, బుర్రి వెంకటకుమార్, మోతారపు సుధాకర్, ఉద్యమకారులు సుబ్బారావు, పొన్నం వెంకటేశ్వర్లు, బుర్రి వినయ్, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ కమిటి సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోగిన పట్టభద్రుల నగారా

(మొదటి పేజీ తరువాయి..)

పాటు మరి కొంతమంది పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బీజేపి నుండి ప్రకాష్ రెడ్డి, బీజెపి రాష్ట్ర కార్యదర్శి కాసం. వెంకటేశ్వర్లు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిల పేర్లు అధిష్టానం ఆలోచిస్తున్నట్లు సమాచారం.



# జూలూరుపాడులో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

జూలూరుపాడు, మే 2 - ప్రభాతవార్త:

ప్రతీ ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆదేశాల మేరకు జూలూరుపాడు మండల కేంద్రంలో పోలీసులు గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రత్యేక పోలీసులతో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న డీఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ విధిగా తమ



ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో




సీఐ ఇంద్రసేనారెడ్డి, సీఐ రాయల వెంకటేశ్వర్లు, ఎస్సై జీవన్‌రాజు, డివిజన్‌లోని పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్తలు

### జిల్లా అదనపు డిసిపి ప్రసాదరావు



రఘునాథపాలెం, మే 2, ప్రభాతవార్త:

లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను దృష్టిలో పెట్టుకుని శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తద్వారా ఎలాంటి అల్లర్లు జరగకుండా ముందస్తుగా తగిన చర్యలు కల్పించడమే ప్రజల భద్రతకు భరోసా అని జిల్లా అదనపు కమీషనర్ డి.ప్రసాదరావు సూచించారు. కేంద్ర సాయుధ పోలీస్ బలగాలతో నిర్వహించిన కవాతు కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు వినియోగించుకునే సందర్భంలో పోలీసులకు సహాయ సహకారాలు అందించాలని తద్వారా రాజకీయాలకు అతీతంగా రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నామని ఆసాంఘిక శక్తులకు సహకరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి ఎస్వీ రమణమూర్తి, సిఐలు తుమ్మలపల్లి శ్రీహరి, భానుప్రకాష్, ఉదయ్‌కుమార్, రమేష్,ఎస్సై పోగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు

### -ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్రగాయాలు



సారపాక, ప్రభాతవార్త :

అతివేగంగా వచ్చిన ట్రావెల్ బస్సు మలుపు తిరుగుతున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన సంఘటన పారిశ్రామిక ప్రాంతమైన సారపాక ప్రధాన సెంటర్‌లో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి ... భద్రాచలం వైపు నుంచి హైద్రాబాద్ వెళుతున్న ట్రావెల్ బస్సు (టిడి10డబ్ల్యూ4140) సారపాక ప్రధాన కూడలి వద్ద ఎదురుగా వస్తూ మలుపు తిరుగుతున్న ట్రాక్టర్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటన ట్రాక్టర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణికులకు మాత్రం ఎలాంటి ప్రమాదం జరగలేదు. అయితే ట్రాక్టర్ ముందుభాగంలో పాటు బస్సు ముందు భాగం దెబ్బతింది. గాయపడిన ట్రాక్టర్ డ్రైవర్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ వివరాలు మాత్రం తెలియరాలేదు. బూర్గంపహాడ్ పోలీసులు ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



కల్లూరు, మే 2, ప్రభాతవార్త

కల్లూరు ఎన్ఎస్‌పిలో లస్కర్‌గా విధులు నిర్వహిస్తున్న కిన్నెర వీరాస్వామి (60) గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆ సమయంలో ఇంట్లో అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## ఏనిమిది మందిపై బైడోంవర్ కేసులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వచ్చేపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నాటుసారా విక్రయాలు జరిపిన, పాత నేర చరిత్ర కలిగినా 8 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి దుమ్ముగూడెం తహసీల్దార్ ముందు హాజరు పరిచినట్లు దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు గురువారం విలేకర్లకు తెలిపారు. మండల పరిధిలోని సుజ్ఞానపురంకు చెందిన పాత నేర చరిత్ర కలిగిన 8 మందిని దుమ్ముగూడెం తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. మంచి ప్రవర్తన కోరుతూ బైండోవర్ చేయడం జరిగిందని సీఐ అశోక్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సుజ్ఞానపురం గ్రామశివారులో దుమ్ముగూడెం ఎస్సై టి.గణేష్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ద్విచక్రవాహనంపై అక్రమంగా తరలిస్తున్న నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి కంగారు పడుతూ కనిపించగా, అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా సుజ్ఞానపురం గ్రామానికి చెందిన చల్లా కళ్యాణ్‌గా గుర్తించారు. అతని వద్ద 30 లీటర్ల నాటుసారా స్వాధీన పరుచుకున్నారు. సమీప ఛత్తీస్‌ఘడ్‌లోని తక్కువ ధరకు కొనుగోలు చేసి తెలంగాణలోని దుమ్ముగూడెం మండలంలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నానని, నిందుతుడు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. అతనితో పాటు ద్విచక్రవాహనాన్ని, 30 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హత్యచేబడ్డ వ్యక్తికి ఖననం

ఇల్లెందు, ప్రభాతవార్త:



ఇల్లెందు మండలం సుదిమళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని వజ్జావారి గుంపుకు చెందిన చిప్ప శ్రీను బుధవారం రాత్రి హత్యకు గురయ్యారు. దీంతో గురువారం మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం మృతుడు శ్రీనుకు రక్తసంబంధీకులు ఎవ్వరూ లేకపోవడంతో పంచాయతీ తరుపున మృతదేహాన్ని ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్, అజహర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శ్రీనుతో సహజీవనం చేస్తున్న మహిళనే ఈ హత్య చేసిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం మత్తులో ఉన్న శ్రీనును ఉరివేసి చంపినట్టుగా తెలుస్తోంది. సునీతను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

## వడదెబ్బకు వృద్దుడు మృతి

చింతకాని, మే 2, ప్రభాతవార్త :

వడదెబ్బతో వృద్దుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.... గ్రామానికి చెందిన పునాటి రామయ్య(83) ఎండ తీవ్రతకు తట్టుకోలేక తన నివాసంలో మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు వెంకటయ్య మృతి

చింతకాని, మే 2, ప్రభాతవార్త :

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి వెంకటయ్య (93) బుధవారం రాత్రి కన్నుమూశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు అంబటి ఇంటి వద్దకు వచ్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుమారులు అంబటి శాంతయ్య కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో చింతకాని మండల బీజేపీ యువమోర్చ అధ్యక్షులు కొండా గోపితో పాటు జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్ల పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, నాయకులు నాగేశ్వరరావు, బల్లి పిచ్చారావు, సుందర్‌రావు, బుర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే సీఎం సభ ఏర్పాట్ల పరిశీలించిన మంత్రి పొంగులేటి



కొత్తగూడెం, మే 2 - ప్రభాతవార్త:

ఈ నెల 4వ తేదీ శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో బహిరంగ సభ జరగనుంది. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను నాయకులు పరిశీలించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్య, తుళ్లూరు బ్రహ్మయ్య, ఆళ్ల మురళి, చీకటి కార్తీక్, కనకరాజులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్దుడు ముల్లపాటి రామరాజు మృతి

జూలూరుపాడు, మే 2 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామానికి చెందిన శతాధిక వృద్దుడు ముల్లపాటి రామయ్య అలియాస్ రామరాజు (103) బుధవారంరాత్రి మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతి చెందడంతో పలువురు గ్రామస్తులు సంతాపం తెలిపారు. మండలంలో ఆరు దశాబ్దాల పాటు భూములు కొలతలు చేసి పలువురికి తన సేవలు అందించారు. ఆయనకు ముగ్గురు కుమారులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకంపై సమీక్ష

మోత్కూర్ ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్ ప్రతి గ్రామంలో ఎక్కువమంది ఉపాధి హామీ పనికి వచ్చే విధంగా, సగటు వేతనం రూ.300 వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల నాలుగవ శనివారం పని వారితో రోజ్ గార్ దివస్ సమావేశం, వేసవి దృష్టిలో పని ప్రదేశములో మౌలిక వసతులు ఏర్పాటు మొదలగు అంశములపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎపిడి శ్యామల, అడ్డగూడూరు, గుండాల, మోత్కూర్ మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఓలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌లు, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.




# మీ అమూల్యమైన ఓటును నాకు వేస్తే రామబాణంలా దూసుకెళ్తా

**-కాంగ్రెస్ పార్టీవి తప్పుడు ప్రచారాలు, అబద్ధపు హామీలు**
**-బీఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితులో ప్రజలు లేరు**
**-బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్**



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటును నాకు వేసి ఆశీర్వదిస్తే రామబాణంలా దూసుకెళ్ళి అభివృద్ధికి దోహదపడతానని మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని రాఘవనిలయం(రెడ్డసత్రం)లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... రాష్ట్రంలో చెడు సంస్కృతి నడుస్తుందని, ఒక్కొక్క పార్లమెంట్ స్థానంలో రూ.50కోట్లు ఖర్చు పెట్టి గెలుస్తామని పలు పార్టీల అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారని, అటువంటి ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని పిలుపునిచ్చారు. ఇవి దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు అని, ప్రజలంతా ప్రధాని నరేంద్రమోడీ పాలనలో సుభిక్షంగా, ధైర్యంగా ఉన్నారని అన్నారు. ప్రజలు మోడీ పాలననే కావాలని కోరుతున్నారని, కావున కేంద్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, స్థానికంగా బీజేపీ ఎంపీ అభ్యర్థి గెలిపిస్తే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం అభివృద్ధిలో దూసుకుపోతుందని, కావున ప్రజలు గమనించి ఆలోచించి ఓటు వేయాలని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లేనని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది కానీ కేంద్రంలో ఓడిపోతామనే భయంతో బీజేపీపై రాజ్యాంగం మారుస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని ఆరోపిస్తున్నారని, ప్రధాని మోడీ రాజ్యాంగంలో ఒక్క గీతను కూడా ముట్టుకోనని ప్రమాణం చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న బలరాంనాయక్ ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపించి ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. ప్రజలకు ఒక అపోహ ఉందని, సీతారాంనగర్ బీఆర్ఎస్ పార్టీ నుంచే కదా బీజేపీకు వచ్చారనే భావన ప్రజలలో ఉందని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్ని విధాలుగా వాడుకుని, ఉపయోగించుకుని మోసం చేశారని, ప్రజలు నమ్మి ఓట్లు వేసి నన్ను గెలిపిస్తే ఆయన స్వలాభం చూసుకోవడానికి వాడుకోవాలని చూశారని, అభివృద్ధి కొరకు అనేకసార్లు సమావేశాల్లో నివేదికలు సమర్పించడం జరిగిందని ఇవన్నీ తట్టుకోలేని కేసీఆర్, మళ్ళీ వచ్చిన ఎన్నికల్లో తెలంగాణ ద్రోహి అయిన కాంగ్రెస్ నేత కుటుంబానికి చెందిన కవితకు సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీగా గెలిచిన తరువాత కవిత ఏ మేరకు అభివృద్ధి కోసం నివేదికలు సమర్పించిందో, ప్రశ్నించిందో ప్రజలు గమనించారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. నేను ఎంపీగా ఉన్న సమయంలో మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఏకలవ్య పాఠశాలలు తీసుకొచ్చానని, రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ దేవాలయంగా కీర్తింపబడటానికి మొదటగా రామప్ప గురించి ప్రస్తావించింది నేనే అని, మూడు సార్లు పార్లమెంట్‌లో మాట్లాడానని అన్నారు. ఆ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నాతో కొబ్బరికాయ కొట్టించి .. మా ఇంటికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిసి బీజేపీలో చేరమని కోరారని అన్నారు. అదేవిధంగా గిరిజన విశ్వవిద్యాలయం తీసుకొచ్చానని అన్నారు. ఒక ప్రొఫెసర్‌గా, విద్యావేత్తగా నాకున్న జ్ఞానాన్ని ఇక్కడ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాను తప్ప వేరే దాని వంక చూడలేదని, ఏ ఒక్క మచ్చలేదని అన్నారు. కావున ప్రజలు తమ అమూల్యమైన ఓటును కమలం గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రభారి ఉదయప్రతాప్, కుంజా ధర్మ, గోపికృష్ణ, ముసుగు శ్రీనివాసరెడ్డి, బాలరాజు, రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎఫ్ జూనియర్ కళాశాలలో ఈ నెల 5న ఎంసెట్ మోడల్ పరీక్ష

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఎంసెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు భద్రాచలం పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థలు సువర్ణ అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఈ నెల 5వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మోడల్ ఎంసెట్ పరీక్షను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్‌బాబు మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థుల కోసం ఈ ఆదివారం మోడల్ ఎంసెట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మోడల్ ఎంసెట్ పరీక్షలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థలకు చెందిన 8374324410,9666288170 నెంబర్‌లను సంప్రదించాలని సూచించారు. కొత్తగూడెం జిల్లా విద్యార్థుల కోసం లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థ నిర్వహిస్తున్న ఈ మోడల్ ఎంసెట్ పరీక్షలో పాల్గొని విద్యార్థులు తమ అనుభవంతో పాటు ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని మాగంటి రమేష్‌బాబు పేర్కొన్నారు.

## పర్ణశాల రామయ్యకు చేనేత వస్త్రాలు సమర్పణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం వద్ద స్వామి వారికి సిరిసిల్లా పట్టణానికి చెందిన చేనేత వస్త్ర తయారీ భక్తులు చేనేత వస్త్రాలను గురువారం స్వామి వారి దేవాలయంలో సమర్పించారు. సిరిసిల్లా పట్టణానికి చెందిన చేనేత కార్మికుడు ఎల్.డీ.హరిప్రసాద్ దంపతులు ఈ వస్త్రాలను దేవాలయ అధికారులకు, అర్చకులకు అందించారు. చేనేత వస్త్రాలను స్వయంగా మగ్గం ద్వారా నేసి, అగ్గిపెట్టెలో ఉంచగలిగినంత చీరను ఆలయ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవాల ఇంచార్జ్ అనిల్, ప్రధానార్చకుడు శేషం కిరణ్‌కుమారాచార్యులు, దేవాలయ సిబ్బంది భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ బాలుర గురుకుల కళాశాలలో అడ్మిషన్‌లు ప్రారంభం

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల బాలుర -1లో 2024 -2025 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్‌లు ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌లాల్ హట్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయని, ప్రతీ గ్రూప్ నందు 40 సీట్ల చొప్పున మొత్తం 80 సీట్లు గలవని, ఇందులో 51 సీట్లు మైనార్టీ విద్యార్థులకు, 5 సీట్లు క్రిస్టియన్‌లకు, జైనులు, బౌద్ధులు, పార్శీలు, సిక్కులకు చెరి ఒక సీటు, ఎస్సీ 05, ఎస్టీ 03, బీసీ 10, ఓసీ 02 సీట్లు కలవని తెలిపారు. కావున ఈ సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణత అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ పొందడానికి ఆధార్‌కార్డ్, కులధృవీకరణ పత్రం, ఆదాయపత్రం, జనన ధృవీకరణ పత్రం, పదవ తరగతి మార్కుల జాబితా, మొదలగు పత్రాలతో కళాశాలను అన్ని పని దినాలలో సంప్రదించి ఈ నెల 03 నుంచి 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 96 శాతం, రెండవ సంవత్సరంలో 95 శాతం ఉత్తీర్ణతను సాధించామని, మంచినైపుణ్యం గల అధ్యాపకుల విదాయర్థులకు వార్షిక పరీక్షల సన్నద్ధతతో పాటు వివిధ పోటీ పరీక్షలకు కూడా శిక్షణ నిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్ 9490365635 , 8919588201 , 8897755453 లను సంప్రదించాలని సూచించారు.

## కమనీయం ...రమణీయం .. రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహావాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## గోదావరి నదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో గల స్నానాల ఘాట్ వద్ద సుమారు 50 సంవత్సరాలుగా కలిగిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పట్టణ ఎస్సై విజయలక్ష్మి తెలిపారు. మృతుని వివరాలు తెలిపిన వారు 8712682105 87126821608712682106లను సంప్రదించి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ గెలుపు ఖాయం : పొదెం

**-గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలి .. బలరాం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ గెలుపుకు అందరూ సహకరించాలని మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ కోరారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో గురువారం టీడీపీ, కాంగ్రెస్ భద్రాచలం పట్టణ నాయకులతో జరిగిన సమావేశంలో బలరాంనాయక్ మాట్లాడుతూ .. అసెంబ్లీ ఎన్నికల్లో సహకరించిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి టీడీపీ సహకరిస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారు తెలిపారు. అభివృద్ధి కోసం కలిసి రావాలని సూచించారు. తన గెలుపుకు శక్తివంచన మేరకు కృషి చేయాలని కోరారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ .. పార్టీ అధిష్టానం ఆదేశాల ప్రకారం ముందుకు సాగుతామని వెల్లడించారు.

**-కాంగ్రెస్ గెలుపు ఖాయం .. పొదెం**

మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు ఖాయమని భద్రాద్రికొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో అఖండ మెజార్టీ అందించాలని కోరారు. గతంలో లాగా అందరం కలిసి పనిచేద్దామని సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చేసుకోవచ్చుని తెలిపారు. బలరాంనాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ నేత సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరిమి శ్రీనివాసరావు, ఎల్‌డీఎం స్టేట్ కో.ఆర్డినేటర్ అనిల్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వర్లు, తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, బంధం శ్రీనివాస్‌గౌడ్, వాసిరెడ్డి సాంబశివరావు, వరుణ్, సరిత, హసీనా, వసీమ, గొంది బాలయ్య, శేషు, టీడీపీ పార్టీ నుంచి కొడాలి శ్రీనివాస్, కోనేరు రాము, ఎస్కె అజీమ్, అభినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 35 రోజుల భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ.1,31,84,181లు



*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి 35 రోజుల హుండీ ఆదాయం రూ.1,31,84,181లు సమకూరిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు. గురువారం దేవస్థానం ఆవరణంలోని చిత్రకూటమండపంలో నిర్వహించిన శ్రీస్వామి వారికి హుండీలలో సమకూరిన ఆదాయ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటిలో యూఎస్ డాలర్స్ 25, యూఏఈ ధీరమ్స్ 55, సింగపూర్ డాలర్స్ 2, ఇంగ్లాండ్ పౌండ్స్ 10, థాయిలాండ్ బాట్స్ 20, సౌదీ రియాల్స్ 17, మిశ్రమ వెండి 1.450 కేజీలు, మిశ్రమ బంగారం 230 గ్రాములు సమకూరినట్లు వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమం చివరి సారిగా మార్చి 27వ తేదీన తెరిచి లెక్కించినట్లు తెలియజేశారు.

## శ్రీఆత్మారాముని కళ్యాణ ఆహ్వాన పత్రికలు విడుదల



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం మే నెల 12వ తేదీన అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయ ట్రస్ట్‌బోర్డు అధ్యక్షుడు గోర్సా అశోక్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలోని తిరుకళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆలయ ఈవో సుదర్శన్, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గురువారం విడుదల చేశారు. మే నెల 12వ తేదీ ఆదివారం అభిజిత్ లగ్నం మందు శ్రీ ఆత్మారామచంద్రస్వామి, శ్రీసీతా దేవి అమ్మవారితో తిరుకళ్యాణం నిర్వహిస్తున్నట్లు కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు కెల్లా శేఖర్, చిట్టిబాబు, నర్సింహారావు, అప్పలరెడ్డి, ముక్కెర రాంబాబు, ఆలయ అర్చకుడు కొంపెల్లి సత్యనారాయణమూర్తి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణమోహన్, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వైట్‌నాగారం గ్రామంలో ఫీవర్ సర్వే

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలో వైట్.నాగారం గ్రామంలో నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్ ఆధ్వర్యంలో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు అసెంటోమేటిక్ ఫీవర్ సర్వే నిర్వహించామని, ఇందులో భాగంగా 105 రక్తపూత నమూనాలను సేకరించామని, ఎవరికి మలేరియా నిర్ధారణ కాలేదని, సేకరించిన రక్తనమూనాలను ల్యాబ్‌కు పంపిస్తున్నామని, లక్షణాలు లేకున్నా మలేరియా కేసులు ఉన్నట్లు అయితే వాటిని గుర్తించి, ముందస్తుగా మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ సందర్భంగా డాక్టర్ సుభాష్ తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ బాబురావు, ఏఎన్ఎం పద్మా, పలువురు ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చర్ల, దుమ్ముగూడెం మండలాల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీలలో ఉన్న గోవిందాపురం గ్రామం వద్ద చర్ల, దుమ్ముగూడెం రెండు మండలాల పరిధిలోని కొమరం భీం క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారం ప్రారంభం అయ్యాయి. పర్ణశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. యువత క్రీడల్లో రాణించి స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల మాజీ సర్పంచ్ సీ.హెచ్.మిత్ర, సరియం వీర్రాజు, నక్కా కృష్ణ, తెల్లం హరికృష్ణ, కొమరం గజేందర్, కాగితాల శివకృష్ణ, చింతం రమేష్, నిర్వాహక సభ్యులు పొడియం జానకిరావు, వాగే శ్రీధర్, సవలం నగేష్, తెల్లం సత్యనారాయణ, బెనర్జీ, సందీప్, అశోక్, మునేష్, అభిషేక్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన దుమ్ముగూడెం బీఆర్ఎస్ నాయకులు

**-మండలంలో త్రీఫేజ్ సరఫరా అందించినందుకు కృతజ్ఞతలు**



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగూడెం పర్యటనలో దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్‌ను బుధవారం రాత్రి కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ డివిజన్ సమన్వయ కమిటీ నాయకులు సాగి శ్రీనివాసరాజు, మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, దుమ్ముగూడెం మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఎంపీపీ రేసులక్ష్మిలు కలిసి దుమ్ముగూడెం మండలంలోని అనేక ఆదివాసీ గ్రామాల్లో త్రీఫేజ్ విద్యుత్ నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిందని, అడిగిన వెంటనే స్పందించి త్రీఫేజ్ విద్యుత్ సరఫరాకు నిధులు కేటాయించి పనులను పూర్తి చేసినందుకు మాజీ ముఖ్యమంత్రిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత, పలువురు దుమ్ముగూడెం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల విస్తృత ప్రచారం

*అశ్వాపురం,మే02,ప్రభాతవార్త.*



మహబూబాబాద్ పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్‌ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని మండల బీజేపీ నాయకులు గురువారం గొందిగూడెం అమెర్దా చింతిర్యాల మొండికుంట మల్లెలమడుగు రామచంద్రాపురం వెంకటాపురం తుమ్మలచెరువు రామవరం భీమవరం గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ప్రచార కార్యక్రమంలో మండల ఇంచార్జి కల్లూరి రామారావు మండల ప్రధాన కార్యదర్శి సున్నం సారయ్య మండల కార్యదర్శి కోలా భాస్కర్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గోసుల రాములు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొల్లు లింగారెడ్డి గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు కల్లూరి నర్సింహారావు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోమ కృష్ణకుమారి భూమిక కడమంచి రాజేష్ యాస సురేష్ గుగ్గిళ్ల ప్రసాద్ సురకంటి జీవన్‌రెడ్డి మడకం సునీల్ తాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## శ్రీనివాసరావు సతీమణి దశదినకర్మకు పలువురు హాజరు



*బోనకల్, మే 02 ప్రభాతవార్త*
మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో మధిర మార్కెట్ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు సతీమణి విజయలక్ష్మి దశదిన కర్మ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు దేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డా.వాసిరెడ్డి రామనాథం హాజరయ్యారు. విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ టీడీపీ మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, ముష్టికుంట్ల గ్రామశాఖ అధ్యక్షులు బంధం హుస్సేన్, మండల ఉపాధ్యక్షులు బంధం రంగయ్య,మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బంధం అనిల్ కుమార్, సంఘూరావు బుచ్చిబాబు, జడ్ల కృష్ణ, దుగ్గి భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మారపు బ్రహ్మయ్య, టిఆర్ఎస్ నాయకులు సంగరపు శ్రీనివాసరావు, నల్లమోతు నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి సీపీఐలో చేరిక



*చింతకాని, మే 2, ప్రభాతవార్త :*
కోదుమూరు రామలింగేశ్వరస్వామి దేవస్థానం కమిటీ సభ్యుడు బీఆర్ఎస్ నాయకులు అనుబోతు భాస్కర్ గురువారం సీపీఐ ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమక్షంలో సీపీఐ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి, మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జున్, కొదుమూరు గ్రామ శాఖ నాయకులు నక్కనబోయిన కృష్ణ, వల్లగుండ్ల వెంకటేశ్వర్లు, నీరుడు గోవిందరావు, సొసైటీ మాజీ డైరెక్టర్ బొర్ర వెంకటేశ్వర్లు, చిట్టిమోదు కొండలు, అనుబోతు వీరబాబు, జనగాం వెంకటేశ్వర్లు, బల్లి హుస్సేన్, శీలం ఉపేందర్, వల్లగుండ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## చెరుకూరికి ఘన సన్మానం

*కార్పొరేషన్, మే 2, ప్రభాతవార్త:*



నగరంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, చెరుకూరి బ్యాంక్ చైర్మన్ వాసవి గార్డెన్ చెరుకూరి కృష్ణమూర్తికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గురువారం ఘన సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు వనమా కిరణ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చారుగండ్ల వెంకటలక్ష్మి నరసింహారావు, పబ్లిక్ రిలేషన్ చైర్మన్ పొల్సాయి సీతారామారావు, చిరు వ్యాపారసంస్థల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రవి, రాయపూడి బలరాం, చేదే రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు సమాజ భవిష్యత్తును నిర్ణయిస్తుంది



కొత్తగూడెం కలెక్టరేట్, మే2 - ప్రభాతవార్త:
ఓటు సమాజ భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ఓటుహక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటరు అవగాహన కార్యక్రమాల (స్వీప్)ను నిర్వహించారు. దీనిలో భాగంగా గురువారం పాల్వంచ దమ్మపేట సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెంట్స్, క్రీడాకారులు, శిక్షకులు, టీటీడబ్ల్యూఆర్‌డీసీ విద్యార్థులతో ప్రదర్శనను నిర్వహించి, మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి, మున్సిపల్ కమిషనర్ స్వామి, ఎస్ఐ రాము, కళాశాల ప్రిన్సిపల్ బి.రాజేశ్వరి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి సైదులు, ఎన్‌సీసీ యూనిట్ అధికారి అనురాధ, పీడీ శ్వేత, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఆర్థిక భద్రత ఇ శ్రామ్ కార్డు

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి





కొత్తగూడెం లీగల్, మే 2 - ప్రభాతవార్త:
అసంఘటిత కార్మికులకు ఇశ్రామ్ కార్డు ఆర్థిక భద్రత కలిగిస్తుందని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి భానుమతి అన్నారు. ఇశ్రామ్ పోర్టల్‌లో నమోదైన కార్మికుడి రూ.2 లక్షల ప్రమాద బీమా కవరేజ్ ఉంటుందని, పోర్టల్‌లో నమోదైన కార్మికుడు ప్రమాదానికి గురైతే మరణం లేదా అంగవైకల్యం కలిగి ఉండే ఈ భీమా పథకం కింద లక్ష రూపాయలకు అర్హులని అన్నారు. దేశం బాగుపడాలంటే కార్మికుల శ్రమే కీలకం అని అన్నారు. ప్రతీ పారిశ్రామిక వేత్త విజయం వెనుక వేల మంది ఉద్యోగులు, కార్మికుల కృషి ఉంటుందని అన్నారు. కార్మికులు 8 గంటల పని విధానం కోసం నిరసన తెలిపిన కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక కీలక ఘట్టమని విజయానికి గుర్తుగా మే 1ను కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. మేడే సందర్భంగా గురువారం కొత్తగూడెం బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన న్యాయ చైతన్య సదస్సులోన్యాయమూర్తి పాల్గొని మాట్లాడారు. బార్ అద్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... ఆర్థిక భద్రతతో పాటు అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ పథకాలను కూడా పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఊటుకూరు పురుషోత్తమరావు, అసిస్టెంట్ కౌన్సిల్ నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల రాంచందర్, బండ్ల కృష్ణ, ఎన్. గోవిందాచారీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఊకంటి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు





కొత్తగూడెం/చుంచుపల్లి, - ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మంత్రి పొంగులేటి అనుచరుడు ఊకంటి గోపాలరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికీ ఆయన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మీకు ఏ కష్టం వచ్చినా మీ వెంటనే నేనుంటానని, బీజేపీ పార్టీకి, బీఆర్ఎస్‌లు రెండు కలిసి ఆడుతున్న డ్రామా అని, నామా నాగేశ్వరరావును గెలిపిస్తే కేంద్రంలో మంత్రి పదవి లభిస్తుందని, మొన్న కేసీఆర్ చెప్పిన మాటలు, కాంగ్రెస్ వస్తే నీళ్ల కరెంట్ ఉండవు అన్న కేసార్ మా పార్టీ అధికారంలో వచ్చింది డిసెంబర్ వర్షాలు రావు.. కేసీఆర్ అక్రమంగా సంపాదించిన డబ్బులు పక్క రాష్ట్రాలలో జాతీయ పార్టీ పేరుతో నాయకులకు డబ్బులు పంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్‌ప ఆర్టీలో చేరిన ప్రతీ ఒక్కరికీ పార్టీ తరపున స్వాగతం పలికారు. రాహుల్‌ని ప్రధాని చేయడమే లక్ష్యంగా అందరూ హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కోనేరు చిన్ని, తుళ్లూరు బ్రహ్మయ్య, ఎడవల్లి కృష్ణ, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, పెద్దబాబు, తోటా దేవీప్రసన్న, డాక్టర్ శంకర్ నాయక్, నాగా సీతారాములు, గడిపల్లి కవిత, బిందు చౌహాన్, జేవీఎస్ చౌదరి, మండె వీరహన్మంతరావు, పిడమర్తి రవి, వీరబాబు, దుర్గారాశి సతీష్, పరమేష్, అన్విష్, ఆమని, పిచ్చిరెడ్డి, పరమేష్ యాదవ్, కనకరాజు, కొంచెం వెంకటేష్, గోరె బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐలో చేరిన మున్సిపల్ కౌన్సిలర్



కొత్తగూడెం, మే 2 - ప్రభాతవార్త:
కొత్తగూడెం మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ సాహెరా బేగం దంపతులతో పాటు కొత్తగూడెం పట్టణానికి చెందిన నేరెళ్ల రమేష్, మాదాసు మాదవ్, పద్మప్రియ, పైడిపల్లి లక్ష్మీ, పాల్వంచకు చెందిన గౌస్, రెహమాన్, మహ్మద్ అహ్మద్, జానీ, ఎస్‌కే కరీం, మహ్మద్ యాకూబ్, ఇట్టి వెంకట్‌రావులు జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ, ఎమ్మెల్యే కూనంనేనిల సమక్షంలో పార్టీలో చేరారు. గురువారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన పార్లమెంట్ పరిధిలోని మండలాలు, పట్టణాల సీపీఐ సమితి సభ్యుల సమావేశంలో ఈ చేరికలు జరిగాయి. వీరికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాగం హేమంతరావు, ఎస్‌కే సాబీర్‌పాషా, పోటు ప్రసాద్, ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గారాశి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

------------

# మాదిగలను మోసం చేసిన బీజేపీని ఓడించాలి

కొత్తగూడెం, మే 2 - ప్రభాతవార్త:
ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసిన, రిజర్వేషన్లకు వ్యతిరేక బీజేపీ పార్టీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి మాదిగలను కోరారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావుతో మాట్లాడారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి బీజేపీ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసిందని, అప్పుడు అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పడం, మాదిగలను మరో మారు మోసం చేయడమేనని అన్నారు. రామ మందిరం కట్టి ఓట్లు అడుగున్న మోడీ ఎస్సీ వరీనగకరణ చేయకుండా మాదిగలను ఎలా ఓట్లు అడుగుతున్నారని అన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నల్లబండబోడులో ఘనంగా బోనాల జాతర



జూలూరుపాడు, మే 2 - ప్రభాతవార్త:
మండల పరిధిలోని నల్లబండబోడు గ్రామంలో గురువారం భక్తిశ్రద్ధలతో బోనాల జాతరను నిర్వహించారు. గ్రామంలో నాభిశిల, మూడవ వార్షికోతనసవం సందర్భంగా బోనాల జాతర చేశారు. బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు నెత్తిన పెట్టుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రరమంలో గ్రామస్తులు, ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం



రుద్రంపూర్, మే 2 - ప్రభాతవార్త:
రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 94.28 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల కో ఆప్షన్ మెంబర్ గూడెల్లి యాకయ్య ప్రత్యేకంగా అభినందించారు. హెచ్ఎం బాలాజీతో పాటు అన్ని సబ్జెక్టులకు సంబంధజంచిన ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించి 9.2 జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థి గుగులోత్ సుమంత్‌ను మనస్ఫూర్తిగా అభినందించి సన్మానించారు.

# సిబ్బంది రక్షణ సూత్రాలు తప్పక పాటించాలి



లక్ష్మీదేవిపల్లి, మే 2 - ప్రభాతవార్త:
విధినిర్వహణలో విద్యుత్‌శాఖ సిబ్బంది రక్షణ సూత్రాలు, భద్రత నియమాలు పాటించాలని కొత్తగూడెం ఎస్ఈ కే.రమేష్ అన్నారు. జిల్లాలోని విద్యుశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ వరకు జరుగుతున్న భద్రత వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు లక్ష్మీదేవిపల్లి సబ్ డివిజన్ ఓఅండ్ఎం సిబ్బందికి, సర్కిల్ ఆఫీస్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యుత్ ప్రమాదాలపై వాటి నివారణ చర్యలపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది తమ విధి నిర్వహణలో విద్యుత్ సంస్థ సూచించిన భద్రత సూత్రాలను పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. లైన్లలో పనిచేసే ప్రతీ ఒక్క విద్యుత్ సిబ్బంది తప్పనిసరిగా ఎర్త్ డిస్-చార్జ్ రాడ్లు, హెల్మెట్, చేతి గ్లౌజులు ధరించాలని అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి, టేకులపల్లి, బొమ్మనపల్లి సెక్షన్ల సిబ్బందికి వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, డీఈ నందయ్య, ఏడీఈలు వెంకటరత్నం, వేణు, యాసిన్, ప్రభాకర్, ఏఈలు రఘురామయ్య, బుజ్జి కన్నయ్య, దేవా, రజియాబేగం, పావని, హరిత, సబ్ ఇంజనీర్లు, ఓఅండ్ఎం సిబ్బంది, ఆన్ మ్యాన్డ్ వర్కర్లు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి...కనీస సౌకర్యాలు కల్పించాలి




ములకలపల్లి, మే 2 ప్రభాతవార్త : మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించడంతో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని గుట్టగూడెం, మామిళ్లగూడెం గ్రామాల్లో కూలీల సమస్యలపై సర్వే చేసి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కుంజా కృష్ణలు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం కోసం పూనుకుంటుం దన్నారు.అందులో భాగంగా నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీసింగ్ తీసుకువచ్చి మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టి కార్మికుల మనోభావాలు దెబ్బతీస్తుందని మండిపడ్డారు. ఏజెన్సీలో ఇంటర్నెట్ సమస్యలతో సెల్‌ప్రాబ్లమ్, హాజరునమోదు కాకపోవడంతో గంటల తరబడి వేచిచూసి ఆబ్‌సెంట్ పడే పరిస్థితి కూడా వస్తుందన్నారు. గతంలో మేట్‌లు ఉంటే వారిని తగ్గిస్తూ ఇప్పుడు సెల్ పేరుతో నడిపిస్తున్నారన్నారు. పనిచేసే ప్రదేశాల్లో కూలీలకు కనీస వసతులు కల్పించడంలేదని, ఎండతీవ్రతతో ఎంతో మంది వడదెబ్బకు గురవుతున్నారని, వారికి ప్రథమచికిత్స కూడా అందించే పరిస్థితుల్లో పాలకులు ప్రభుత్వాలు లేవన్నారు. పనిచేసే ప్రదేశాల్లో ఏఎన్ఎం, మంచినీటి సదుపాయం, రవాణా సౌకర్యాలు కల్పించే పరిస్థితి కూడా లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలతో సంబంధం లేకుండా కూలీలకు రోజు రూ.750 ఇవ్వాలని, వడదెబ్బకు గురైతే ప్రభుత్వ వైద్యసౌకర్యం కల్పించాలని, మరణించిన కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, వారానికి ఒకసారి మస్టర్ స్లిప్ చూపాలని, రెండు పూటలా ఫోటోలు తీసే నిబంధనలు రద్దుచేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, పీఆర్‌సీ సౌకర్యం అమలుచేయాలని, ఏపీవో వాళ్లను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆదినారాయణ, నాగరాజు, సురేష్, దుబ్బా వెంకటేష్, అక్కమ్మ, లక్ష్మి, సరస్వతి, రాఘవమ్మ, భీముడు, సోమ తదితరులు పాల్గొన్నారు.

# కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి**



పాల్వంచ, మే 2 - ప్రభాతవార్త: రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాడీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాల్వంచ నుంచి వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ కుల సంఘాలు, వర్తక సంఘం ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి నివాసంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీ బాధ్యులు యర్రంశెట్టి ముతనతయ్య, బరపటి వాసుదేవరావు, కొండం వెంకన్న, బాలినేని నాగేశ్వరరావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన పట్టణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, చాంబర్‌ఆఫ్ కామర్స్ చైర్మన్ పెండ్యాల కృష్ణమూర్తి, ప్రముఖ న్యాయవాది తుమ్మల శివారెడినడ, కొత్తపల్లి సోమయ్య, శనగా రాంచందర్, గంగిరెడ్డి భువనసుందర్‌రెడ్డి, కాపర్తి వెంకటాచారీ, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, బార్ల వెంకటరమణ, సందు ప్రభాకర్, సమ్మిడి జానర్ధన్‌రెడ్డి, కురుమ సంఘం నుంచి బాడిశ శంకర్‌రావు, గల్లా శోభన్‌బాబు, గంగుల నరేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, భీంశెట్టి రవి, దాసరి యాకయ్య, కొత్తపల్లి శ్రీను, కటుకూరి వెంకటేశ్వర్లు, కొండేటి లక్ష్మణ్, నందిగామ జయరాజ్, రవికుమార్, మస్నా శ్రీనివాసరావు, సమ్మిడి జనార్ధన్‌రెడినడ, ఫయాజ్‌లకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాబోలు నాగేశ్వరరావు, సామా వెంకటరెడ్డి, దారా చిరంజీవిలు పాల్గొన్నారు.

# రుద్రంపూర్ ప్రజలకు 'భగీరథ' కష్టాలు...

**- లీకేజీలతో ఇబ్బందులు పడుతున్న జనం**

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**





రుద్రంపూర్, మే 2 - ప్రభాతవార్త: అసలే వేసవి కాలం... ఆపై నీటి కష్టాలు... ఇక జనం తాగునీటి కోసం అల్లాడుతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. మండలంలోని రుద్రంపూర్ పంచాయతీలో మిషన్‌భగీరథ పైప్‌లైన్లు ఎక్కడ పడితే అక్కడ పగిలిపోయాయి. లీకేజీలు ఏర్పడి పంచాయతీ ప్రజలకు భగీరథ నీరు అందడంలేదు. దీంతో నానా అవస్థలు పడుతున్నారు. సింగరేణి యాజమాన్యం సరఫరా చేసే నీటితో పాటు భగీరథ నీరు కూడా పంపిణీ చేయడంతో ప్రజలకు నీటి కష్టాలు చాలా వరకు తగ్గేవి. కానీ ఇప్పుడు పెరిగిన ఎండలు, ప్రజల అవసరాల దృష్ట్యా కేవలం సింగరేణి నీళ్ల సరిపోక, భగీరథ నీరు రాక నానా తంటాలు పడుతున్నారు. నెలల తరబడి పైప్‌లైన్ పగిలిపోయినా సంబంధిత కాంట్రాక్టర్ దృష్టి సారించడం లేదు. అధికారులు కూడా తమకేమీ పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు.

- వెంటనే మరమ్మతులు చేయించాలి : నిరంజన్, కాంగ్రెస్ నాయకుడు

నెలల తరబడి మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నీరు వృదాగా పోతోంది. అయినా కానీ అధికారులు, కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు. ఈ విషయాన్ని తెలియజేసినా తమకేమీ పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చాల్సి న అధికారులు ఎందుకు చొరవ చూపడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలకు నీటి కష్టాలు రాకుండా ఉండేలా పగిలిపోయిన పైప్‌లైన్లను మరమ్మతులు చేయించాలి.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో జిల్లా క్రీడాకారుల హవా





కొత్తగూడెం స్పోర్ట్స్, మే 2 - ప్రభాతవార్త: ఖమ్మంలో గత నెల 28వ తేదీన జరిగిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనపర్చారు. మెన్స్ సింగిల్స్ విభాగంలో లోకేష్‌బాబు ప్రథమ స్థానంలో, శశికుమార్ ద్వితీయ స్థానంలో నిలిచారు. మెన్స్ డబుల్స్ విభాగంలో లోకేష్‌బాబు, చైతన్యలు ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో శశికుమార్, యాకూబ్ ఆలీలు ఉన్నారు. భద్రాద్రి జిల్లాకు చెందిన లోకేష్‌బాబు అద్భుతమైన ప్రతిభ కనపర్చి జిల్లాకు రెండు పతకాలు సాధించడం పట్ల పలువురు క్రీడాకారులు, మిత్రులు శమంత్ అభినందనలు తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## రఘురాంరెడ్డిని గెలిపించాలని విస్తృత ప్రచారం



పాల్వంచ, మే 2 - ప్రభాతవార్త: ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని జయమ్మ కాలనీ, వనమా కాలనీ, బాపూజీ నగర్, కరకవాగు, భట్టుతండాలో లాంఛనంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, కొమర్రాజు విజయ్, బట్టు మురళీ నాయక్, రాము నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఓలపల్లి రాంబాబు, నసీబ్, సోమిశెట్టి భార్గవ్, సూర్య, బోడా భీమా నాయక్, బూర్గుల బిక్షపతి, మైనార్టీ నాయకులు బాబా తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమం కార్పోరేషన్ చైర్మన్‌కు సన్మానం



పాల్వంచ అర్బన్, మే 2 - ప్రభాతవార్త: వికలాంగుల సంక్షేమం కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. స్థానిక వజ్ర హోటల్‌లో పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన





పాల్వంచ రూరల్, మే 2 - ప్రభాతవార్త: మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మల్లి ఆలయంలో ఈవో రజనీకుమారి ఆదేశాల మేరకు గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో సువర్ణ పుష్పార్చన చేశారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్ర పుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ నెల 6వ తేదీన ఆలయంలో రుద్రహోమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# నత్తే నయం

గ్రామం



మధిరరూరల్-ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన మధిర పట్టణంలో కోట్లరూపాయలతో మంజూరైన అభివృద్ధి పనులు సంవత్సరాల తరబడి పూర్తి కావడం లేదు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారినా అభివృద్ధి పనులు మాత్రం పూర్తి కావడం లేదు. ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలు తీసుకురావాలనే ప్రధానమైన లక్ష్యంతో ప్రజాప్రతినిధులు మధిరకు అనేక అభివృద్ధి పనులు మంజూరు చేయించారు. కానీ వాటిని పూర్తి చేయించటంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విఫలంచెందారనే ఆరోపణలు ప్రజల నుంచి విన్పిస్తున్నాయి. నిబంధనల ప్రకారం అభివృద్ధి పనులకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పూర్తి చేసిన పనులకు గత ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో తదుపరి చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పూర్తికావడం లేదని అధికారులు చెబుతున్నారు.

ఐదేళ్లు దాటినా అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులు...

మధిర మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఎనిమిదేళ్ల కిందట శంకుస్థాపనలు చేసినప్పటికీ నేటికీ ఆపనులు నత్తనడకన సాగుతూనే ఉన్నాయి. మండల పరిధిలోని వైరా నదిపై ఇల్లూరు వద్ద 2017లో రూ.15.50కోట్లతో మంజూరైన హైలెవల్ వంతెన పనులు ఏడేళ్లు దాటుతున్నా పూర్తికాలేదు. మధిర పట్టణంలో టౌన్ పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి 2017లో శంకుస్థాపన చేశారు. నేటికీ అది పునాదులకే పరిమితమైంది. మధిర ఎక్సైజ్ కార్యాలయం నూతన భవనం నిర్మాణానికి ఐదేళ్ల కిందట రూ.30లక్షలు మంజూరు చేశారు. ఆ పనులు సైతం అసంపూర్తిగానే మిగిలిపోయాయి. మహదేవపురం గ్రామంలో 2018లో మంజూరైన ఎత్తిపోతల పథకం నేటికీ పూర్తి కాలేదు.

ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ భవనాలు...

మండలంలోని పలు గ్రామాల్లో గత ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలు ఏర్పాటు చేసి పక్కా భవనాలు సైతం నిర్మించారు. లక్షలాదిరూపాయలతో నిర్మించిన భవనాలను సైతం నేటికీ ప్రారంభించలేదు. దీంతో ఆభవనాలు ప్రారంభించకుండానే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో పదేళ్ల కిందట సబ్‌సెంటర్ నిర్మించారు. ప్రారంభించకుండానే శిథిలావస్థకు చేరుకుంది. అదేవిధంగా



మధిర పట్టణంలోని లడకబజారులోని అయ్యప్పనగర్లో రూ.ఐదులక్షలతో ఎనిమిదేళ్ల క్రితం నిర్మించిన సబ్‌సెంటర్ నిరుపయోగంగా ఉంది. 2013లో మధిరలో రూ.25లక్షలతో స్త్రీ శక్తి భవనాన్ని నిర్మించారు. దాన్ని నేటికీ ప్రారంభించకపోవడంతో శిథిలావస్థకు చేరింది. బ.్ వ న్ ం కి టి కీ లు, త లు వు లు చెదలు పట్టి శిథిలస్థితికి చేరుకున్నారు. ఫ్లోరింగ్ దెబ్బతిన్నది. అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ భవనాలు ప్రారంభోత్సవానికి నోచుకోకుండా శిథిలావస్థకు చేరాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాజుల సొమ్ము రాళ్లపాలు అయినట్లు ప్రజాధనం ఈవిధంగా దుర్వినియోగం అవుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. మధిరలో అనేకసార్లు పర్యటించిన జిల్లా కలెక్టర్ నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. కానీ నేటికీ ఆ ఆదేశాలు అమలుకు నోచుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ తీసుకొని నూతన భవనాలను ప్రారంభించి, అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తిచేయించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



**ఏళ్ల తరబడి కొనసాగుతున్న నిర్మాణ పనులు**

**ప్రారంభానికి ఎదురుచూస్తున్న పలు ప్రభుత్వ భవనాలు**

**అభివృద్ధి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ప్రజల వేడుకోలు**

# దత్తపుత్రుల కోసమే మోదీ పాలన

**బీజేపీ వ్యతిరేక ముఖ్యమంత్రులను జైళ్లకు పంపుతున్నారు**

**సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

**కమ్యూనిస్టుల స్ఫూర్తితోనే రాజకీయాలు చేస్తున్న : మంత్రి తుమ్మల**

**బీజేపీతో బీఆర్ఎస్ ఒప్పందం ప్రత్యక్షమే : మంత్రి పొంగులేటి**

**కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరు : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**









ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

బీజేపి వ్యతిరేక పార్టీల ముఖ్యమంత్రులపై చట్టాన్ని ప్రయోగిస్తున్నారని, ఇప్పటికే ఇద్దరు ముఖ్యమంత్రులను జైల్లో పెట్టారని, మూడో ముఖ్యమంత్రికి నోటీసులు ఇచ్చారని అన్నారు. మూడవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆరెస్టు చేస్తే బీజేపికి పుట్టగతులు ఉండవని సిపిఐ ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గురువారం ఆపార్టీ జాతీయ కమిటీ సభ్యులు భాగం హేమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో నారాయణతో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి భారీ సంఖ్యలో హాజరైన కార్యకర్తలను ఉద్దేశించి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం ఇస్తే హిందువుల మంగళ సూత్రాలను ముస్లిములకు ఇస్తారంటూ మంగళసూత్రంపై నమ్మకం లేని మోడీ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మతోన్మాద బిజేపి, నిరంకుశ పాలనకు పరాకాష్టగా మారిన టిఆర్ఎస్‌ను ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. తనకు కుటుంబం లేదంటున్న మోడీ దత్త పుత్రులైన అంబానీ, ఆదానీలతో పాటు 29 మంది కార్పొరేట్ శక్తుల కోసమే పాలనసాగిస్తున్నారని ఆరోపించారు. రూ.14లక్షల కోట్ల ఎగవేసిన వీరిని మోడీ ప్రభుత్వం కాపాడుతుందని, అవినీతి చేయను అంటున్న మోడీ దత్తపుత్రులంతా అవినీతిపరులేనని ఇందులో ఆరుగురు మోడీ పేరు ఉన్నవారు ఉన్నారని పేర్కొన్నారు. ఇది ఇలా ఉంటే 29మంది డబ్బు ఎగవేతదారుల్లో 25మంది గుజరాతీయులేనని ఆయన పేర్కొన్నారు. అప్పులు ఎగ్గొట్టిన ఇంతమందిలో ఒక్క ముస్లిం అయినా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. మోడీ తీరును ప్రగతిశీల కాముకులు, మాజీ న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు తప్పుబడుతున్నారని మోడీ కోరుతున్న 400సీట్లు ఇస్తే రాజ్యాంగంలో మార్పులు జరుగుతాయని అన్నారు. ప్రజాస్వామ్యం ఉండదన్నారు. కుటుంబాన్ని మోసం చేసినవాడు దేశాన్ని మోసం చేస్తారని ఆయన తెలిపారు. తమకు ఇష్టమైన వారు ఏ తప్పు చేసిన బిజెపి మాట్లాడదని, జగన్ లక్షల కోట్లు దోచుకుని పదేళ్లుగా బెయిల్‌పై ఉన్న బీజేపికి దత్తపుత్రుడు కాబట్టి పట్టించుకోవడం లేదన్నారు. నామ నాగేశ్వరరావు అమాయకుడని కేసీఆర్ మాయలో పడ్డారని నారాయణ తెలిపారు. కేసీఆరన మాటలు ఇప్పుడు జనం నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మోడీ ఇచ్చిన వాగ్దానాలు నేరవేర్చకుండా భక్తిపేరు, మతంపేరు చెబుతున్నారని అన్నారు. యేటా రెండు కోట్ల చొప్పున 20కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సిన బీజేపి ఆ పనిచేయలేదని ఆర్థిక మంత్రి ప్రకటన ప్రకారం 1.75కోట్ల ఉద్యోగాలకు అవకాశం కల్పించారన్నారు. కానీ అందులో వాస్తవం లేదన్నారు. సామాన్యులు వినియోగించే చెప్పులపైన పన్నును ఐదు నుంచి 18శాతం పెంచిన బీజేపి కార్పొరేట్ పన్నును మాత్రం 33 నుంచి 27శాతానికి తగ్గించిందన్నారు. బీఆర్ఎస్ ఈ ఊగిసలాటని బిజేపిది భయాందోళన అని ఒక్క ఓటుతో రెండు పార్టీలకు బుద్ధిచెప్పాలని నారాయణ పిలుపునిచ్చారు.

**ఎర్రజెండాలే నాకు స్ఫూర్తి - మంత్రి తుమ్మల**

ఎర్ర జెండాల స్ఫూర్తితోనే రాజకీయాలు ప్రారంభించారని ఆ స్ఫూర్తితోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ సిపిఐ,సిపిఎంతో నాది సుదీర్ఘ రాజకీయ ప్రయాణమని జాతీయ రాజకీయాల దృష్ట్యా అప్పుడప్పుడు కాస్త దూరమైనా, కమ్యూనిస్టులతో చెలిమి మాత్రం కొనసాగుతుందని తుమ్మల తెలిపారు. ఖమ్మంజిల్లాలో ఎర్రజెండాల రెపరెపల వెనుక అనేకమంది త్యాగాలు ఉన్నాయని బడుగు, బలహీన వర్గాల కోసం ఆ న స్త ల న ం అమ్మి కమ్యూనిస్టులు సేవ చేశారన్నారు. అలాంటి నేతల సేవతో పేదల గుండెల్లో ఎర్రజెండా నిలిచిపోయిందని కమ్యూనిస్టులు కలిసి ఉన్న లేకున్నా జిల్లా అభివృద్ధిని మాత్రం ఆపలేదన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మంచినీరు కోసమే ఎర్రజెండా పోరాటం చేసిందని ఇప్పుడా బాధ్యతను తాను తీసుకుని పేదలకోసం ఈ అధికారాన్ని ఉపయోగపెడతామన్నారు. ఇండియా కూటమిలో సిపిఐ, సిపియంలు కలిసి పని చేస్తున్నాయని ఖమ్మం జిల్లాలో కూటమి ఘన విజయం సాధిస్తుందని అన్నారు.

**పొత్తు పరోక్షం కాదు ప్రత్యక్షమే - మంత్రి పొంగులేటి**

బిజేపితో బీఆర్ఎస్ పొత్తు పరోక్షం కాదు ప్రత్యక్షమేనని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కేసిఆర్ మాటలు దీనినిం రుజువు చేస్తున్నాయని కేంద్రంలో నామ మంత్రి అవుతారంటే బీజేపితో పొత్తు లేకుండా ఎలా సాధ్యమని పొంగులేటి ప్రశ్నించారు. సిపిఐ పార్లమెంటరీ స్థాయి సదస్సులో ఆయన మాట్లాడుతూ మార్పు కోసం శాసనసభ ఎన్నికల్లో సిపిఐ, కాంగ్రెస్ కలిసి పనిచేసి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నామని అదే రీతిలో కేంద్రంలో ఇ ం ది ర ్ వ ు మ ్ర ా జ ్య ం కో స ం మరోమారు కలిసి పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ సెక్యూలర్ పార్టీ అని కమ్యూనిస్టులు ఏమి కోరుకుంటున్నారో కాంగ్రెస్ అధికారం వస్తే అదే చేస్తుందని పొంగులేటి తెలిపారు. దేశ భవితవ్యాన్ని విదేశాలకు తాకట్టుపెడుతున్న బీజేపి రామున్ని రాజకీయాల్లోకి తీసుకువచ్చిందని మనకు అక్షింతలు ఇచ్చి అధికారాన్ని కొట్టేయాలని ప్రయత్నిస్తుందని పొంగులేటి తెలిపారు. బీజేపిని ఓడించకపోతే దేశానికి ప్రమాదమన్నారు. ఇక 2019లో సారుకారు పదహారు అంటూ కేసిఆర్ ప్రచారానికి తెలంగాణ ప్రజలు కర్రుకాచి వాతపెట్టారని ఇప్పుడు మరోసారి వాతలు తప్పవన్నారు. రూ.1.50లక్షల కోట్లు దోచుకుని దాని నుంచి బయటపడేందుకు రాత్రిపూట చర్చలు జరుపుతున్నారని బీఆర్ఎస్‌ను పొంగులేటి విమర్శించారు. అక్రమాలు బయటపడుతున్నాయని విద్యుత్‌శాఖ, నీటిపారుదల, ధరణి ద్వారా దోచుకున్న సొమ్ము బయటపడక తప్పదన్నారు. తెలంగాణలో 17కు 17 స్థానాలు సెక్యూలర్ కూటమి గెలుస్తుందని బీఆర్ఎస్, బీజేపిలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు.

**- ఉద్యమ ఖిల్లాలో కూటిమికి ఎదురులేదు - కూనంనేని**

ఉద్యమ ఖిల్లాలో ఇండియా కూటమికి ఎదురులేదని అపూర్వ విజయాన్ని సొంతం చేసుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. జాతీయ రాజకీయాల దృష్ట్యా కాంగ్రెస్‌ను బలపరుస్తున్నామని దేశం కోసం కమ్యూనిస్టులు అనేక త్యాగాలు చేశారని ఈ పొత్తు కూడా త్యాగం లాంటిదేనన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా బిజేపిని ఓడించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కమ్యూనిస్టులకు మోసం, దగా తెలియదని కూనంనేని తెలిపారు. మోడీ ఏ ప్రధాన మంత్రి మాట్లాడని విధంగా నికృష్టంగా మాట్లాడుతున్నారని ఆయనకు రాజ్యాంగంపై గౌరవం లేదన్నారు. హిందువుల మధ్య కూడా ఘర్షణలు జరిగిన చరిత్రలు ఉన్నాయి కానీ స్వాతంత్ర్య అనంతరం హిందు, ముస్లింల మధ్య ఘర్షణ జరగలేదని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి రామసహయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ నేను పక్కా లోకల్ అని మా నాన్నది చేగొమ్మ గ్రామమని నేను ఖమ్మంలో నామ నాగేశ్వరరావు ఇంటి పక్కనే ఉంటానని మా అత్తగారిది పిండిప్రోలు అని ఆయన తెలిపారు. బీజేపికి ఓటు వేస్తే రూ.65 పెట్రోలు రూ.110, రూ.400 గ్యాస్ రూ.1100లకు పెరిగిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేని బీజేపి ఇప్పుడు రాముని నినాదాన్ని అందుకుందన్నారు. - సెక్యూలర్ శక్తులను బలపర్చి తనకు ఓటువేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్, జమ్ముల జితేంద్రరెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, సలీం త ది త ర ు లు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల ఏర్పాటు పూర్తి



**అత్యంత పటిష్టంగా నియమ నిబందనలు పాటించాలి**

**పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కోఆర్డినేటర్ ఆర్.పార్వతిరెడ్డి**

ఖమ్మం విద్యావిభాగం, మే2, ప్రభాతవార్త:

2024-25 విద్యాసంవత్సరానికిగానూ దేశ వ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలల్లో వైద్య విద్యనభ్యసించుటకు, నేషనల్ టెస్టింగ్ ఆథారిటీ (ఎన్‌టిఏ) వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నేషనల్ ఎంట్రెన్స్ పరీక్ష (నీట్) నిర్వహించేందుకు ఖమ్మం జిల్లా కేంద్రంలో పరీక్ష కేంద్రాల ఏర్పాట్లు పటిష్టంగా పూర్తయినట్లు నీట్ జిల్లా కో ఆర్డినేటర్ ఆర్.పార్వతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తారీఖు ఆదివారం రోజు నిర్వహించనున్న నీట్ పరీక్షకు జిల్లా కేంద్రంలో హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ ఎస్.వి.ఎం సెంట్రల్ పబ్లిక్‌స్కూల్, ఎస్.ఇ.ఎస్.వి.వి.సెంట్రల్ పబ్లిక్ స్కూల్, మ్యాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ కళాశాల, బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్ మొత్తంగా 5పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. జిల్లా కేంద్రంలో మొత్తం 3260 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా వారు ఈక్రింది సూచనలు చేశారు.

- పరీక్ష కేంద్రానికి ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1.30ని.లవరకు మాత్రమే అనుమతిస్తారు
- మధ్యాహ్నం గం.1.30ని.లకు గేట్లు మూయబడతాయి
- విద్యార్థి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకొని రాకూడదు
- మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5.20వరకు మొత్తం 3.20ని.లపాటు జరుగుతుంది. పరీక్ష అనంతరం మాత్రమే బయటకు అనుమతిస్తారు.
- ప్రతి విద్యార్థినీ, విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రానికి అనుమతిస్తారు
- ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిల్, అడ్మిట్ కార్డుతో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫోటో తెచ్చుకోవాలి.
- పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫోటో, ఆడ్మిట్ కార్డ్‌తో పాటు డౌన్‌లోడ్ చేసుకున్న ప్రొఫార్మర్‌పై అతికించుకొని రావాలి
- కాళ్లకు బూట్లు వేసుకోకుండా స్లిప్పర్స్ మాత్రమే ధరించాలి
- పెన్నులు పరీక్షా కేంద్రాల్లో ఇవ్వబడతాయి
- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు ఉంటుంది
- ఎన్‌టిఏ వారు హాల్‌టికెట్ నందు ఇచ్చిన ప్రతి సూచన తప్పక పాటించాలని పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా నీట్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్ పార్వతి రెడ్డి ప్రతి విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణగా పరీక్ష వ్రాయాలని ప్రతి ఒక్కరికి ఆల్‌దబెస్ట్ చెప్పారు.

# దేశం కోసం ప్రాణత్యాగం చేసింది గాంధీ కుటుంబమే

**- కాంగ్రెస్ కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా చూసుకుంటాం...**

**- ఆకట్టుకున్న దయానంద్ ప్రసంగం....**

**- మంత్రి పొంగులేటి కూడా హర్షధ్వానాలు..**

తల్లాడ, మే 2, ప్రభాతవార్త



మొన్న జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో ధన రాజకీయాలు ఓ వైపు.. కుల రాజకీయాలు మరో వైపు.. అధికార రాజకీయం వెరశి తన కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకున్నారో అదే దృఢ సంకల్పంతో ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని గెలిపించాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి భర్త డాక్టర్ దయానంద్ ఉద్వేగభరితమైన ప్రసంగం చేసి ప్రజలను ఆకట్టుకున్నారు. ఓ దశలో పరిణితి చెందిన రాజకీయ నాయకుడిలా అనర్గళంగా మాట్లాడుతుండగా కార్య కర్తల కరతాళ ధ్వనులు, మరో ప్రక్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా హర్షధ్వానాలు చేస్తూ దయానంద్ వైపు చూసే పరిస్థితి వచ్చిందంటే ఆయన మాట్లాడిన తీరు ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు, అరాచకాలు, దౌర్జన్యాలు చేశారని, అయినా కార్యకర్తలు, నాయకులు దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబం కాంగ్రెస్ కోసం ప్రతి కార్యకర్త, నాయకులు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామ సహాయంను గెలిపించి రాహుల్‌గాంధీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. రఘురామిరెడ్డి తండ్రి సురేందర్‌రెడ్డి నాలుగు సార్లు ఎంపీగా, ఐదు సార్లు శాసనసభ్యులుగా గెలవడంతో పాటు దివంగత ఇందిరాగాంధి, రాజీవ్‌గాంధీలతో కూడా పరిచయాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇదిలా ఉండగా శాసనసభ్యురాలు మట్టా రాగమయి గెలిచి ఐదు నెలలు కావస్తుండగా అనేక సభలు, సమావేశాలు జరిగాయి. దీనికి భిన్నంగా రఘురామిరెడ్డి విజయం కోసం బుధవారం రాత్రి కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయగా సమావేశానికి మంత్రి పొంగులేటి, ఎంపి అభ్యర్థి రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ దయానంద్‌లు హాజ రయ్యారు. ఇంత వరకు బాగానే ఉన్నా దయానంద్ మాట్లాడే సమయం రానే రాగా స్వరం పెంచి గతంలో కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు జరిగాయని, ప్రస్తుతం ఆ పరిస్థితి ఉండదని, ప్రతి కార్యకర్తను తమ కుటు ంబ సభ్యుడిలా చూసుకుంటామని నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ముగ్గురు మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని, ఎంపిగా రఘురామిరెడ్డి విజయం సాధిస్తే ఎంపి నిధులు కూడా గ్రామాభివృద్ధికి ఖర్చు చేయడం ద్వారా పేదలకు లబ్ది చేకూరుతుందన్నారు. నియోజకవర్గంలో ఎక్కువ మంది పేదలే ఉన్నారని వారికి ఇళ్ళు, ఇళ్ళ స్థలాల విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని దయానంద్ గద్గద స్వరంతో మంత్రి పొంగులేటిని కోరగా సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు కరతాళధ్వనులతో సభాస్థలి మారుమ్రోగే విధంగా చప్పట్లు కొట్టగా మంత్రి కూడా దయానంద్ ప్రసంగానికి ముసి ముసి నవ్వులు నవ్వుతూ పులకించిపోయారు. దీంతో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నా పుట్టినిల్లు సత్తుపల్లి నియోజకవర్గం అని, ఆడబిడ్డ మట్టా రాగమయి, దయానంద్ అడిగితే కాదనే వారు ఉంటారా అని అనగానే సభ చప్పట్లతో మారుమ్రోగింది. నియోజకవర్గంలో నూరు శాతం ఇళ్ళ మంజూరుకు చిత్తశుద్ధితో కృషిచేస్తానని కూడా హామి ఇచ్చారు. ఏది ఏమైనా స్వరం పెంచిన డాక్టర్‌కు, వంత పలికిన మంత్రి పొంగులేటి వ్యాఖ్యలతో ఎన్నికల సభ ప్ర త్యే క త ను సంతరించుకుందనటంలో ఏ మాత్రం సందేహం లేదు.

# హోం ఓటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలి

**-ఈ నెల 3న హోం ఓటింగ్**

**-పినపాక ఏఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 2 :

పినపాక నియోజకవర్గంలో దివ్యాంగులు, 85 సంవత్సరాలుపైబడిన వారి కోసం ఈనెల 3న హోం ఓటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని పినపాక ఏఆర్వో అన్నారు. ఆయన గురువారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో హోం ఓటింగ్ నిర్వహణపై పీవోలు, గెజిటెడ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికలు 2024లో భాగంగా ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల అనుసారం పినపాక అసెంబ్లీ సెగ్మెంట్‌లో 7 మండలాల్లో 45 మంది 85 సంవత్సరాలపైబడినవారు, 78 మంది దివ్యాంగులు హోం ఓటింగ్ కోసం ధరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు, రూట్ మ్యాప్ జారీ చేయడం జరిగిందన్నారు. రూట్ మ్యాప్‌లు, పోలింగ్ సిబ్బంది, ఓటింగ్‌లో పాల్గొనే వారి వివరాలు సంబంధిత పార్టీలో పోటీ చేసే అభ్యర్థులకు అందజేయడం జరిగిందన్నారు. హోం ఓటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం ఈ నెల 8 నాటికి పూర్తి చేయాలన్నారు. హోం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ వివరాలు పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలిపి వయో వృద్ధులు, దివ్యాంగుల ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల సమక్షంలో తప్పనిసరిగా హోం ఓటింగ్ ప్రక్రయ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు, పినపాక, గుండాల, అశ్వాపురం మండలాల తహసీల్దార్లు రాఘవరెడ్డి, సత్యనారాయణ, స్వర్ణ, ఇమ్మానియేల్, మాస్టర్ ట్రైనీలు, పీవో, ఏపీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## బలరామ్‌నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం

అశ్వాపురం,మే02,(ప్రభాతవార్త).



మహబూబా బాద్ పార్లమెంటు సభ్యుడిగా టిడిపి సీపీఐ సీపీఎం టీజేఎస్ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ పోరిక బలరామ్‌నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని డిసిసి జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.గురువారం మండలకేంద్రంలోని దోసపాటి రంగారావు-భారతి కళ్యాణమండపంలో జరిగిన అఖిలపక్ష నాయకుల ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు.బీజేపీ బీఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే నైతికహక్కు లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 100రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలుచేశామని తెలిపారు.బీజేపీ మరోమారు అధికారం చేపడితే రాజ్యాంగాన్ని మార్చే,రిజర్వేషన్లను రద్దుచేసే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.దేశ సమైక్యతను కాపాడేందుకు రాహుల్‌గాంధీని దేశప్రధానిగా గెలిపించడమే మనముందున్న కర్తవ్యమన్నారు.ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు తుళ్ళూరి ప్రకాష్ సీపీఐ రాష్ట్ర కమిటి సభ్యులు బొల్లోజు అయోధ్య సీపీఎం పార్టీ మండల నాయకులు మండెపూడి సాంబశివరావు టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వగడాల కరుణాకర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**డాక్టర్ దుర్గాభవాని**

పినపాక, మే 02, ప్రభాతవార్త



రోజు రోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత బారిన పడి వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని పినపాక ప్రభుత్వ ప్రాథమిక వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. ఈ సందర్భంగా దుర్గాభవాని మాట్లాడుతూ రానున్న నాలుగు రోజులు ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎవరైనా అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు ముఖ్యంగా పిల్లలు, వడగాలులకు దూరంగా ఉండాలని, ఉదయం ఏడు గంటలు, సాయంత్రం 6 గంటల లోపు బయట సంచారం మంచిది కాదని తెలిపారు. వడదెబ్బ తగిలిన బాధితులు నిర్లక్ష్యం వహించకూడదన్నారు. వెంటనే ప్రభుత్వ పిహెచ్‌సికి వెళ్లి వైద్యుల సలహాలు, సూచనల తీసుకుని మందులు వాడాలని తెలిపారు వడదెబ్బ తగిలిన వ్యక్తి డిహైడ్రేషన్‌కు గురై నాలుక పొడిబారి చెమటలు పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం నీరసంతో సొమ్మసిల్లడం, వణుకు రావడం, మగత నిద్ర, కలవరింతలు లాంటి లక్షణాలు కనిపిస్తు తరుచుగా నీళ్లు తాగాలని, ముఖ్యంగా ద్రవ పదార్థాలైనా నీళ్లు, పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, పలుచని మజ్జిగ బాధితునికి తాగించాలని సూచించారు. వడదెబ్బ తగలకుండా రోజుకు సుమారు 15 గ్లాసులు మంచినీటిని తీసుకోవాలని లేత వర్ణం కలిగిన తేలికైన మెత్తని దుస్తులు ధరించాలన్నారు. రోజుకు రెండుసారులు స్నానం చేయడం, భోజనం మితంగా తీసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు వడగాలి తగలకుండా ముక్కు, చెవులకు మెత్తని రూమాలు ధరించాలన్నారు.

# కులమతాల మధ్య చిచ్చు

**-బీజేపీ, బీఆర్ఎస్ దుఖానాలు మూసిండ్రు**

**-ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు**

**-పినపాక ఎమ్మెల్యే పాయం**

**-దేశాన్ని కాపాడే శక్తి గాంధీ ఫ్యామిలీకే ఉంది**

**-మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 2 :



కులమతాల మధ్య బీజేపీ, బీఆర్ఎస్‌లు చిచ్చు పెడుతున్నాయని రానున్న ఎన్నికల్లో బీజేపీని చిత్తు చిత్తుగా ఓడించాలని, అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలోని డీవీ గ్రాండ్ ఫంక్షన్‌హాల్ నందు జరిగిన కాంగ్రెస్ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగం సంస్థలను ప్రైవేటు పరం చేసిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని అన్నింటా అవినీతిమయంలో కూరుకుపోయి రాష్ట్రాన్ని బూడిద పాలు చేసిందన్నారు. ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని, పినపాక నియోజకవర్గానికి 3500 ఇళ్లు వచ్చాయని, ఐదేళ్లలో 17,500 ఇళ్లు కట్టించి ఇస్తామని, అవసరమైతే అదనంగా మరికొన్ని ఇళ్లు తీసుకువస్తానని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బలరాంనాయక్ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. ఇప్పటికే బీజేపీ, బీఆర్ఎస్ దుఖానాలు మూసేసింద్రు అని ప్రజలకు ఆ పార్టీలపై నమ్మకం పోయిందన్నారు. ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ నెల 4న భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో సీఎం రేవంత్ పర్యటన, సభను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. దేశాన్ని కాపాడే శక్తి గాంధీ ఫ్యామిలీకే ఉందన్నారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి గతంలో ఎంతో పని చేసానని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సీపీఐ, సీపీఎంలు ధర్మం, న్యాయం దిక్కే ఉన్నాయని అన్నారు. నాకు ఓటు వేస్తే రాహుల్ గాంధీకి ఓటు వేసినట్లేనని ఖచ్చితంగా రాహుల్ ప్రధాని కావడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో బి.అయోధ్యచారి, నెల్లూరి నాగేశ్వరరావు, వాసిరెడ్డి చలపతిరావు, కొడిశాల రాములు, సరెడ్డిపుల్లారెడ్డి, సీ.త్యాగరాజన్, చందా సంతోష్‌కుమార్, కాటియిన నాగేశ్వరరావు, పీరినాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, తాళ్లూరి చక్రవర్తి, పి.రాజు, వి.కృష్ణంరాజు, ఆవుల సర్వేశ్వర్‌రావు, సౌజన్య, శివసైదులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

మణుగూరు, ప్రభాతవార్త, మే 2 :

మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు గురువారం మున్నూరుకాపు సంఘం పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్, మాజీ టీజేఏసీ అధ్యక్షులు వలసాల వెంకటరామారావు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు వలసాల జగ్గారావు, పద్మావతిల జ్ఞాపకార్థం వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల కార్యదర్శి గాండ్ల సురేష్, వలసాల శైలజా, కోట్ల ముత్తయ్య, తూపూడి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, వనం సత్యనారాయణ, పోట్ల శేఖర్, మిర్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు హోం ఓటింగ్

**-మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 2 :

పార్లమెంటు ఎన్నికలు 2024లో భాగంగా ఎన్నికల సంఘం , రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని పినపాక సెగ్మెంట్‌లో దివ్యాంగులు, 85 సంవత్సరాలు పైబడిన వారి కోసం శుక్రవారం హోం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి గురువారం తెలిపారు. పినపాక సెగ్మెంట్‌లోని 7 మండలాల్లో 45 మంది 85 సంవత్సరాలపైబడిన వారు 78 మంది దివ్యాంగులు హోం ఓటింగ్ కొరకు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. పినపాక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హోం ఓటింగ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన రూట్ మ్యాప్‌లు, పోలింగ్ సిబ్బంది, హోం ఓటింగ్‌లో పాల్గొనే వారి వివరాలు సంబంధిత పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులకు అందించినట్లు ఆయన తెలిపారు.

# పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలి

**-పీవో, ఏపీవోల పాత్ర ఎంతో కీలకం**

**-ఎక్కడ తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**-పినపాక ఏఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 2 :



ఎన్నికల ప్రక్రియను భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు పకడ్బందీగా నిర్వహించాలని పినపాక నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పినపాక అసెంబ్లీ సెగ్మెంట్ పోలింగ్ స్టేషన్ల పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవోల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈవీఎం మిషన్ల నిర్వహణ, మాక్ పోల్, పీవో డైరీ, 7ఎ, 7సీ, బుక్‌లెట్ సరిగ్గా పూరించి ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. పోలింగ్ రోజు 5:30 గంటలకు మాక్ పోలింగ్ మొదలు పెట్టాలన్నారు. రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు రాకుంటే 15 నిమిషాలు వేచిచూసి ఖచ్చితంగా ఉదయం 5:45 నిమిషాలకు మాక్ పోలింగ్ చేపట్టాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని అన్నారు. పీవో, ఏపీవోలు జట్టుగా ఏర్పడి ఎవరూ పోలింగ్ అధికారి-1, ఎవరూ పోలింగ్ అధికారి-2ల విధులు నిర్వహించాలో నిర్ణయం చుకో వాలన్నారు. వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకుని ఎక్కడా ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఈ సమావేశంలో మణుగూరు, పినపాక, గుండాల, అశ్వాపురం మండలాల తహసీల్దార్లు రాఘవరెడ్డి, సత్యనారాయణ, స్వర్ణ, ఇమ్మానియేల్, మాస్టర్ ట్రైనీలు, పీవో, ఏపీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పంపులకు మోటర్లు

-మోటార్లు లేని వారికి చుక్కనీరు రాని దుస్థితి -కొన్ని క్వాటర్లకు మూడేసి అక్రమ పంపు కనెక్షన్లు
-పట్టించుకోని అధికారులు-వేసవిలో కార్మిక కుటుంబాల ఇక్కట్లు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని క్వాటర్లలో నివాసముండే కొంత మంది మంచినీటి కులాయిలకు మోటార్లను ఏర్పాటు చేస్తుండటంతో మోటార్లు లేని వారికి చుక్కనీరు రాని దుస్తితి నెలకొంది. వాస్తవానికి సింగరేణి నిబంధనల ప్రకారం మంచినీటి పంపులకు మోటార్లను బిగించొద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ మోటార్లను బిగించి దర్జాగా నీటిని నింపుకుంటున్నారు. ఫలితంగా మోటార్లు లేని వారి పంపులు దారలుగా పోస్తుండటంతో కనీసం రెండు బిందెల నీళ్లు సైతం నిండటం లేదని పలువురు కార్మిక కుటుంబ మహిళలు వాపోత ున్నారు. ఇక క్వార్టర్లలో అధిక బాగం ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారానే బాత్‌రూంలకు నీటి సరఫరా అవ్వాలి కిందనే చుక్కనీరు రావడానికి గగనం కావడంతో ఓవర్ హెచ్ ట్యాంకులు ఎలా నిండుతాయని బాత్‌రూంలకు బకెట్లలో నీటిని తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు. అసలే వేసవి కాలం కావడంతో నీటి వాడకం ఉంటుందని కానీ తాగు నీటి సరఫరాలో మోటర్ల ఏర్పాటు ఇబ్బంది కరంగా మారిందని పేర్కొంటున్నారు. సింగరేణి ఇల్లెందు ఏరియాలో ముఖ్యంగా జేకే, డీఎస్పీవెనుక బాగంలో ఉన్న క్వార్టర్లలో ఈ తంతు కొనసాగు తుండటం చెప్పుకోదగ్గ విషయం. ఇదిలా ఉంటే కొన్ని క్వార్టర్లకు సిబ్బంది చేతివాటమో ఏమో గాని ఉన్న పంపు కనెక్షన్ల కంటే అధికంగా రెండు మూడు కనెక్షన్లను సైతం ఇచ్చారనే ఆరోపణలు లేకపోలేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు చేపడితే మోటర్ల బాగోతంతో పాటు అక్రమం కనెక్షన్ల తతంగం సైతం బయట పడేఅవకాశం లేకపోలేదని మహిళలు పేర్కొంటున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మతోన్మాద పార్టీని ఓడిద్దాం: ఇఫ్టూ




ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త1:
దేశంలో మతోన్మాద బిజేపి రాజ్యమేలుతుందని అన్నదమ్ములా కలిసి జీవిస్తున్న హిందు,ముస్లీం,క్రిస్టియన్స్ మధ్య మతపరమైన చిచ్చుపెట్టి అధికారంలోకి మరోసారి రావాలని బిజేపి హిందువులను రెచ్చగొడుతుందని ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జే సీతారామాయ్య ఆరోపించారు. గురువారంమే రెండో ఉత్సవాలను పలు ప్రాంతాల్లో నిర్వహించి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, ఆనాడు శ్రమదోపిడికి వ్యతిరేకంగాపోరాటం చేసి 12 గంటల పనిదినాన్ని, కార్మిక హక్కులను, చట్టాలను సాధించుకున్న దానికి స్పూర్తిగా మేడేను జరుపుకోవటం జరుగుతుందన్నారు. దీన్నినేటి పాలకులు కాలరాస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాసుద్దీన్, మహేశ్వరచారీ, మహేందర్, సాయి, రమేస్, ఉపేందర్, రమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు పితృ వియోగం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య గురువారం తుది శ్వాస విడిచారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలోని తన నివాసంలో మృతిచెందాడు. తండ్రి మరణ వార్తతో ఎమ్మెల్యే కోరం కనకయ్య తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎమ్మెల్యే తండ్రి కోరం పుల్లయ్య మృతి వార్త వినగానే ఇల్లెందు, గార్ల, టేకులపల్లి, బయ్యారం, కామేపల్లికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు కోయగూడెం వెళ్లి కోరం పుల్లయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. పార్టీల కతీతంగా నాయకులు పార్థీవదేహాన్ని సందర్శించి తండ్రి మృతిపట్ల ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శుక్రవారం ఉదయం 11గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని పరిష్కరించండి



గుండాల, ప్రభాతవార్త:
వేసవి కాలంలో గ్రామాల్లో ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులను కోరారు. గురువారం గుండాలలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముక్తి సత్యం అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా వేసవిలో గ్రామాల్లో తాగునీటి సరఫరా పూర్తి స్థాయిలో కానందున మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేసవిలో తాగనీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ అది ఆచరణలో మాత్రం లేదని ఇప్పటికైనా అధికారుల స్పందించి మండలంలో తాగునీటితో ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీల్లో సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ అనివార్యం
## పోలీస్ కమీషనర్ సునీల్‌దత్



క్రైం ఖమ్మం, మే2, ప్రభాతవార్త:
ప్రభుత్వ ఉద్యోగిగా విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని సుదీర్ఘ కాలం వివిధ విభాగాల్లో పనిచేసి విరమణ పొందడం అనివార్యమని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన అడిషనల్ డిసిపి పివి గణేష్ ఏర్పాటు చేసిన వీడ్కోల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవి విరమణ చేసిన గణేష్ వృత్తి రిత్యా అనేక ఆటుపోట్లు ఎదుర్కొని సమర్ధవంతంగా తమ బాధ్యతలను నిర్వర్తించారని గుర్తు చేశారు. సంపూర్ణంగా సర్వీస్ పూర్తి చేసి ఉద్యోగ విరమణ పొందడం వారి భావి జీవితం ఆయారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. సుమారు 35ఏళ్ల సర్వీసులో గణేష్ చేసిన పనితీరు ప్రతిభ పట్టుదలకు నిదర్శనంగా భారీ ఎత్తున శాలువతో సన్మానించి వారి దంపతులకు పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్, అడిషనల్ డిసిపి విజయ్‌బాబు, ఏఎస్పీ అవినాష్‌కుమార్, సిఆర్‌పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్ మలిఖిత్‌సింగ్, ఏసిపిలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, ప్రసన్నకుమార్, బోజరాజు, మల్లయ్య, వెంకటేష్, రెహమాన్, ఫణింద్ర, ఏఆర్‌ఏసిపిలు సుశీల్‌సింగ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేస్తే ఉచిత వైద్యం
## శ్రీరక్ష హాస్పిటల్ ఖమ్మం ఆఫర్

ఖమ్మం, మే2, ప్రభాతవార్త:



మే 13న పార్లమెంట్ ఎన్నికలు, 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కావున ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని శ్రీ రక్షా హాస్పిటల్ ఖమ్మం వారు ఓటు వేస్తే ఉచిత వైద్యం అనే ఆఫర్ ద్వారా వినూత్న ప్రయోగం చేసింది. ఓటు ప్రాముఖ్యతను తెలపడానికి ఓటు మీ వజ్రాయుధమని, ఎన్నికల్లో ఓటింగ్‌ను ప్రోత్సహించడానికి ఓటు వేస్తే ఉచిత వైద్యం అని ఆఫర్ ప్రయోగం చేసిందన్నారు. ఓటు వేసిన వారికి రెండు నెలలు పాటు శ్రీ రక్షా హాస్పిటల్ డాక్టర్ కన్సలేష్టన్ ఉచితమని, వెట్రీట్ ద్వారా ఒక సంవత్సరం పాటు మెడిసన్ ద్వారా వైద్యం అందించబడునని అందరూ ఓటు హక్కును వినియోగించుకొని ఉచిత వైద్య సేవలు పొందాలని శ్రీ రక్షా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, హాస్పిటల్ డాక్టర్లు మానస, ఏడు కొండలు, సతీష్, గార్లపాటి వెంకటేశ్వర్లు, కాశీ విశ్వనాథం, తేజ్‌కుమార్, అల్తాఫ్ వైద్యబృందం వివరించింది.

## శ్రీ అభయాంజనేయస్వామి
## దేవస్థానంలో ప్రత్యేక పూజలు



కార్పొరేషన్, మే 2, ప్రభాతవార్త:
శ్రీ అభయాంజనేయస్వామి బోనకల్ రోడ్ శ్రీరాంనగర్ రోడ్‌నెం9లో గల దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం జరిగి గురువారానికి 16రోజులు అయిన సందర్భంగా పండుగ నిర్వహించారు. పండుగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాములకు ఘనంగా పూజలు చేశారు. అర్చకులు భక్తులకు తీర్ధ ప్రసాదాలు, గోత్రనామాలు హారతులతో ఘనంగా పూజలు చేశారు.

## ఖమ్మం 53వ డివిజన్‌లో బిజేపి విస్తృత ప్రచారం



కార్పొరేషన్, మే2, ప్రభాతవార్త:
ఖమ్మంలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని ఖమ్మం అభివృద్ధికి నోచుకోలేదని ఒకసారి బిజేపికి అవకాశం ఇస్తే ఖమ్మం అభివృద్ధి చేసి చూపిస్తామని బీజేపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్ధి తాండ్ర వినోదరావు సతీమణి తాండ్ర వినీలరావు, 53వ డివిజన్ జిల్లా అధికార ప్రతినిధి వెంకటనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఖమ్మంలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని ఒక్కసారి బీజేపికి అవకాశం ఇస్తే ఖమ్మంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని కేంద్రంలో మోడీ సహకారంతో జిల్లా అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్‌లు జిల్లాకు చేసింది ఏమి లేదని కేంద్రం ఇప్పటికే అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టి దేశ ప్రజలను అన్ని రంగాల్లో ముందుంచిందన్నారు. తన భర్త వినోద్‌రావుకు ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్ధి దనియాకుల వెంకటనారాయణ యాదవ్, మంద సరస్వతి, విజయరెడ్డి, నాగరాజు, రవీందర్, తాజ్మత్ భద్రం, శ్రీలత, దాసరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకెరటం నేలకొరిగింది : మాజీ ఎమ్మెల్యే మెచ్చా

### యార్లగడ్డ మృతికి పలువురు సంతాపం

*దమ్మపేట రూరల్ ,మే2 ప్రభాతవార్త :*

అనేక ఉద్యమాల ద్వారా పేదలకు సంక్షేమ పథకాలు అందేలా ఉద్యమాలు చేపట్టి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి అసంఘటిత కార్మికుల హక్కులకోసం, వారికి సమాన పనికి సమాన వేతనం అందించాలనే ధ్యేయంతో ప్రభుత్వ కార్యాలయాలపై, అధికారాలుపై పోరాటాలు చేసి పలువురి నిరుపేదల, రాజకీయ వేత్తల అధరాభిమానాలు చూరగొన్న యార్లగడ్డ భాస్కరరావు గురువారం సాయంత్రం 5గంటల సమయంలో తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా యార్లగడ్డ భౌతికకాయానికి నివాళులర్పించేందుకు విచ్చేసిన మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు కొద్ది సేపు భాస్కరరావు సేవలను



గుర్తుకు తెచ్చుకున్నారు. ఎందరో నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇప్పించి, పోరాటపటిమను నేర్పిన ఉద్యమకెరటం యార్లగడ్డ అన్నారు. ఏ దిక్కు లేనివారికి సిపిఐ పార్టీ ద్వారా తాను ఆసరా కల్పించి అనేకమందికి సహాయసహకారాలు అందించారని అన్నారు. నత్యం ప్రజల కోసం, ప్రజా సమస్యలే పరమావధిగా పార్టీకోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి యార్లగడ్డ లేని లోటు కార్మికులకు తీరని లోటన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికలలో పొత్తులో భాగంగా తన గెలుపుకోసం ఎంతో శ్రమించిన వారిలో యార్లగడ్డ ప్రముఖులని అన్నారు. అదే విధంగా ప్రైవేట్ పంచాయితీలలోనైనా, ప్రభుత్వ అవినీతి కార్యకలాపాలను ఎండగట్టడంలో నైనా తనదైన శైలిలో గొంతువిప్పి ప్రశ్నించేవాడని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, మాజీ కోపరేటివ్ చైర్మన్ రావు జోగేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్, ప్రజా పంథా మాస్‌లైన్ నాయకులు అమర్లపూడి రాము, సిపిఐ మండల కార్యదర్శి ధర్మ, బెజవాడ రాము, వేదపండితులు కామవరపు విజయమారుతీశర్మ, చామర్తి గోపిశాస్త్రి, కాసాని ప్రసాద్, గౌడ సంఘం అధ్యక్షులు పానుగంటి చిట్టిబాబు, మహిళా సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## తుమ్మలను కలిసిన నాయకులు



*దమ్మపేట, మే 2 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలోని గండుగులపల్లి గ్రామంలో పెనుబల్లికి చెందిన నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం కలవడం జరిగింది. పెనుబల్లి మండలానికి చెందిన లక్కినేని అలేఖ్య భర్త లక్కినేని వినిల్ మంత్రి తుమ్మలను కలిసి పలు అంశాలపై మాట్లాడారు. దీంతో లక్కినేని జోగారావు కుటుంబం కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రచారం సాగింది.

## క్యామా మల్లేష్‌కు ఓటే వేసి గెలిపించాలి

*మోత్కూర్ ప్రభాతవార్త:*

మోత్కూరు మండలంలోని సదర్శాపురం పాటిమట్ల గ్రామంలో ఇంటింట ప్రచారంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొని, భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని బలపరిచిన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామా మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యరకమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగా శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి గిరి గాని శీను, మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కొండ సొమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

*మోత్కూర్ ప్రభాతవార్త:*

భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యా గౌడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ బూతులలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా సీనియర్ నాయకులు గుజ్జ సోమ నరసయ్య, కొనతం నాగార్జున రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ నాయకులు సజ్జనం మనోహర్, జక్క మోహన్ రెడ్డి, ముత్తినేని తిరుమలేష్, టంగుటూరి వెంకన్న, మరాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేగట్టే సైదులు బీఆర్ఎస్ పార్టీని వీడి గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, యువనేత గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## నామా రోడ్‌షోను జయప్రదం చేయాలి



*అశ్వారావుపేట రూరల్, మే 2 ప్రభాతవార్త:*

ఖమ్మం పార్లమెంట్ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ నుండి మరోసారి పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావు నేడు నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం స్థానికంగా జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ శ్రేణులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్‌లో నిర్వహించే నామా రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌ను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, చిట్లూరి ఫణీంద్ర, యుఎస్ ప్రకాషరావు, భూక్యా ప్రసాదరావు, వగ్గెల పూజ, సత్యవరపు సంపూర్ణ, బిర్రం వెంకటేశ్వరరావు, సంకా ప్రసాదరావు, వెంకట నర్సింహం, మోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రఘు రామరెడ్డిని గెలిపించాలి



*అశ్వారావుపేట రూరల్, మే 2 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘు రామరెడ్డిని గెలిపించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సతీమణి మాధురీ రెడ్డి గురువారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఆసుపాక, మామిళ్ళవారిగూడెం,



తిరుమలకుంట గ్రామాల్లో పర్యటించిన ఆమె ముందుగా పలు దేవాలయాల్లో రామ సహాయం గెలుపుకోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి రోడ్‌షోలో పాల్గొని తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి రామ సహాయంను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా గ్రామాల్లో ఆమెకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ వేడుకల్లో పలువురికి సన్మానాలు



*దమ్మపేట రూరల్ ,మే2 ప్రభాతవార్త :*

మందలపల్లి, దమ్మపేట మధ్యలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా గురువారం ఆలయకమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రరరావు గురువులను సత్కరించారు. సుందరకాండ ఫఠన గురువు చిలుకూరి భాస్కరరెడ్డి 150 శ్లోకాలను అతితక్కువ సమయంలో పఠనం చేసి పలువురి భక్తుల మన్ననలు పొందారు. ఎంతో శ్రవణానందం కలిగిన సుందరకాండ పఠనానికి పలు దేవాలయాల ద్వారా గుర్తింపు పొందిన భాస్కరరెడ్డిని దమ్మపేట అయ్యప్ప స్వామి ఆలయంలో మహిళలచే శాలువాతో ఘనంగా సత్కరించారు. అదే విదంగా ఈ



ప్రాంతంలో శ్రీ అయ్యప్ప స్వామి దీక్షామాలను భక్తులకు పరిచయం చేసి నాటి నుండి నేటి వరకు దాదాపుగా 25 సార్లు శబరిమలకు దీక్షాధారణ చేస్తూ అయ్యప్ప మాల ధరిస్తున్న ప్రముఖ గురుస్వామి శ్రీరాముల నర్సింహాచారి గురుస్వామిని శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ తన వివాహ దినోత్సవ రోజున అరుదైన సత్కారం, అయ్యప్ప స్వామి సన్నిధిలో లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా ప్రసాద్, సాయిబాబా ఆలయకమిటీ సభ్యులు దారా నాగేశ్వరరావు, కొంకా శ్రీనివాసరావు, కొనకళ్ళ చక్రధరరావు, దారా మాధవరావు, చిన్నబాబు, ప్రదీప్, దొడ్డా వినోద్, మండవల్లి సురేష్, చెన్నారావు, నాగార్జున, మహిళలు పసుమర్తి కుసుమా, రాచూరి లక్ష్మీ, దారా భానుమతి, గాధంశెట్టి తులసి, చిన్నశెట్టి కుమారి తదితరులు ఉన్నారు.

## టిడిపి నాయకుల ప్రత్యేక సమావేశం

*దమ్మపేట, మే 2 ప్రభాతవార్త:*



దమ్మపేట మండలంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కాట్రం స్వామిదొర ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు. ప్రధానంగా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయడం లేనందున ఈ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలి అనే అంశాలపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ అభ్యర్థికి టిడిపి మద్దతు ఇవ్వడం జరిగింది. కాగా ప్రస్తుతం అధిష్ఠానం నుండి సరైన దిశా నిర్దేశం లేక పోవడంతో ఎవరికి మద్దతు ఇవ్వాలి అనే అంశంపై సలహాలు, సూచనలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ కేడీలకు ఉద్వాసన పలకండి...

**ఆగస్టు 15వ తేదీ లోపు రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ**
**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఫించన్లు**
**బహిరంగ సభలో రెవిన్యూ మంత్రి పొంగులేటి**







**కారేపలి, మే 2, ప్రభాతవార్త :**
గత 10సంవత్సరాలుగా కేంద్రంలో ప్రదాని నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్రానికి మేలు చేసింది. ఏదీ లేదని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ప్రభుత్వానికి ఉద్వాసన పలికే సమయం ఆసన్నమైందని ఇండియా కూటమి అభ్యర్ధిగా రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిగా ఎన్నిక అవుతారని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి గురువారం కారేపల్లిలో జరిగిన భారీ బహిరంగ సభలో రోడ్ షోతో పాటు బస్టాండ్ సెంటర్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో పొంగులేటి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంతో పాటు రైతులకు సంబంధించి రూ. 2లక్షల రుణమాఫీ పథకాన్ని ఆగస్టు 15లోపు అమలు చేస్తుందన్నారు. 6గ్యారంటీ పథకాలను అమలు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఫించన్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. సింగరేణి మండలం నా రాజకీయ జీవితం ఆరంభం నుండి పూర్తి మద్దతు ఇస్తుందని, అదే విధంగా పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి రామ్‌సాయం రఘుంరెడ్డిని భారీ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అభ్యర్ధించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్ధి మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికలలో అందరి సహకారంతో పోటీ చేస్తున్నానని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీ పథకాలను అమలు చేయడంతో పాటు రైతుల రుణమాఫీ పథకాన్ని ఆగస్టు 15వ తేదీ లోపు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నియజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు ఫించన్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, వైరా నియోజకవర్గ కో ఆర్డినేటర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రాఊష మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల దుగ్గినేని శ్రీనివాసరావు, బానోతు రామ్మూర్తి అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాప్ టోనీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రజకు కలెక్టర్ గౌతమ్ సన్మానం



**కారేపల్లి, మే 2, ప్రభాతవార్త :**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో మండల టాఫర్‌గా నిలిచిన జూపెల్లి సుప్రజను ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ చేతుల మీదుగా గురువారం ఘనంగా సన్మానించి, మెమొంట్‌ను అందజేశారు. ఈ సందర్బంగా ఆదర్శ పాఠశాల 10వ తరగతి విద్యార్దిని సుప్రజ జీపీఏ మార్కులతో మండల టాఫర్‌గా నిలవడంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ సుప్రజను అభినందించి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం నీవు చూపిన కృషి, పట్టుదలే నిన్ను ఇంతటి స్దానంలో నిలబెట్టిందని, భావితరాలకు నువ్వు ఆదర్శమని అన్నారు. ఉన్నత విద్యలో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని తెలిపి, పాఠశాల ప్రిన్సిపల్ అక్తర్, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సోమశేఖర్ శర్మ, క్లాస్ టీచర్ జానకి రాములు, తండ్రి లాలయ్య, తల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖిల్లా

**వేములపల్లి ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్యాన్ని ఖునిచేసి నియంతృత్వ పాలన సాగిస్తున్న బీజేపీ అవినీతిమయంలో కూరుకుపోయిన బీఆర్ఎస్ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ సీఎల్పీ నేత కందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్ధి కందూరు రఘువీర్ రడెడ్డి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ మంతం మాటున కులాల మధ్య చిచ్చు పెడుతూ పాలన సాగిస్తుందని, నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి కేవలం 30 లక్షల ఉద్యోగాలు మాత్రమే కల్పించి భారత యువతను మోసం చేసిందన్నారు. ముస్లింలకు కాంగ్రెస్ నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి మరికొంత పెంచే యోచనలో ఉంటే బీజేపీ మాత్రం ముస్లింల రిజర్వేషన్ల రద్దుకు ప్రయత్నం చేస్తుందన్నారు.

## మండల టీయుడబ్ల్యుజే కన్వీనర్‌గా శ్రీనివాసరావు

**కారేపల్లి, మే 2, ప్రభాతవార్త :**



టీయుడబ్ల్యుజే (ఐజేయు) కారేపల్లి మండలం కన్వీనర్‌గా తేళ్ళ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. గురువారం కారేపల్లి మండల కేంద్రంలోని జిల్లా నాయకులు తాతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన టీయుడబ్ల్యుజే (ఐజేయు) ముఖ్య సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేవంలో మండల కన్వీనర్‌గా తేళ్ళ శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నాయకులు తాతా శ్రీనివాసరావు మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల అనంతరం కారేపల్లిలో నిర్వహించే టీయుడబ్ల్యుజే (ఐజేయు) వైరా నియోజకవర్గస్దాయి సెమినార్ నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. జూన్ నెలలో ఖమ్మం జిల్లా కేంద్రంగా రాష్ట్రస్దాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు క్యాబినేట్ మంత్రులు, రాజ్యసభ సభ్యులు, యూనియన్ రాష్ట్ర, జిల్లా స్దాయి నాయకులు హాజరవుతారని తెలిపారు. అనంతరం మండల కన్వీనర్‌గా ఎన్నికైన తేళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని జర్నలిస్టుల సంక్షేమానికి నిర్విరామంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను కన్వీనర్‌గా ఎన్నుకున్న జిల్లా నాయకులు తాతా శ్రీనివాసరావుకు, యూనియన్ సభ్యులకు తేళ్ళ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ కొండపల్లి వెంకెటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరు శ్రీనివాస్, ముక్క వెంకటేశ్వర్లు, చిన్ని, ప్రవీణ్‌కుమార్, జంగ నరేష్, కేతిమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించాలి

**వేములపల్లి ప్రభాతవార్త:**
9 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలనపై అలుపెరుగని పోరాటం చేస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నల్లగొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్ధి కందూరు రఘువీరా రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య, యాదవ్, ముండ్లగిరి కాంతయ్య, ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మలికాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: డాక్టర్ సురేష్

**కారేపలి, మే 2, ప్రభాతవార్త :**



రోజు రోజుకు ఎండల తీవ్రత పెరుగుతుండడంతో కారేపల్లి మండల ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండలవైద్యాధికారి భూక్యా సురేష్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.... అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళవద్దని, బయట తిరిగే సమయంలో నెత్తిన టోపీ, చలువ కళ్ళద్దాలు ధరించాలన్నారు. ఎండాకాలం ప్రతి ఒక్కరూ సరిపడా నీరు త్రాగాలని, సూర్యరశ్మి నేరుగా పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎంత పని ఉన్నా సరే మధ్యాహ్నం 12గంటల నుండి 4గంటల మధ్య ఇంటిలోనే ఉండాలన్నారు. ఎండలో పనిచేయడం, మధ్యాహ్న సమయంలోబయటికి వెళ్ళడం, చెప్పులు లేకుండా బయట నడవడం, నిలిపి ఉంచిన వాహనాలలో పిల్లలు, పెంపుడు జంతువులను వదలడం వంటి పనులను చేయకూడదన్నారు. శరీర ఉష్ణోగ్రత 40.5 డిగ్రీల సెంటిగ్రేడ్ లేదా అంతకన్నా తక్కువ కావడం, అధిక చమట, దాహం, మగత, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటివి వడదెబ్బ లక్షణాలు అన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపించినట్లయితే ఆ వ్యక్తిని చల్లని ప్రదేశం వద్దకు తీసుకెళ్ళాలని, వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్ళడం లేదా 108కి ఫోన్ చేయాలని సూచించారు.

## నిప్పులు కుంపటిని తలపిస్తున్న ఎండలు





**కారేపల్లి, మే 2, ప్రభాతవార్త :**
కారేపల్లి మండలంలో రోజురోజుకు ఉష్ణాగ్రతలు పెరిగి ఎండ వేడిమి భరించలేక ఉక్కపోతతో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో ఏం చేయాలో తోచక ప్రజలు బిక్కుబిక్కుమంటూ బయటకు వెళ్ళలేక ఇళ్ళలోనే గడుపుతున్నారు. గత 2రోజులుగా మండలంలో 46డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిప్పుల కుంపటిని తలపించేలా ఎండకాస్తున్నందున ప్రజలు బయటకు రాకపోవడంతో కారేపల్లి మండల కేంద్రంతో పాటు ప్రధాన రహదారులు, గ్రామాల్లోని వీధులు సైతం జన సంచారం, వాహన సంచారం లేక నిర్మానుష్యంగా మారిపోయాయి. మే నెల ప్రారంభంలోనే గ్రీష్మ తాపం ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత ఏలా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎండ వేడిని తట్టుకోవడానికి ప్రజలు బయటకు వెళ్ళకుండా ఇళ్లలోనే ఉంటూ ఫ్యాన్‌లను, కూలర్లను ఆశ్రయిస్తున్నారు. దాహం తీర్చుకునేందుకుగాను కొబ్బరి బొండాలను, పుచ్చకాయలను, శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఉష్ణోగ్రతలు ఇంకా ఎప్పుడు తగ్గుతాయా అని, వాతావరణం ఎప్పుడు చల్లబడి తమ వ్యవసాయ పనులు ప్రారంభించాలని రైతులు వాపోతున్నారు. ఏదైనా ఒక వర్షం కురిసి వాతావరణం చల్లబడితే తమ ప్రాణాలకు హాయిగా ఉంటుందని మండల ప్రజలు అంటున్నారు.

## సత్తమ్మకు మున్సిపల్ ఛైర్మన్ నివాళి

**శాలిగౌరారం ప్రభాతవార్త:**
తిరుమల రాయిని గూడెం గ్రామానికి చెందిన గంధసిరి సత్తమ్మ బుధవారం సాయంత్రం మృతి చెందడంతో నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ రాచకొండ శ్రీనివాస్, నకిరేకల్ స్వర్ణకార సంఘం సభ్యులు చింతోజు నవీన్, ఉరిమెళ్ళ శ్రీనివాస్, కన్నెంటి నరేందర్, నిమ్మల సైదులు, నిమ్మల శ్రీనివాస్, భూపతి, రఘుపతి, శ్రవణ్, చంద్రయ్య, గుండగోని రమేష్ తదితరులు నివాళులు అర్పించి, ఓదార్చడం జరిగింది.

# కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆర్.ఆర్.ఆర్ కి మద్దతు ఇవ్వండి

## 'దేశం తమ్ముళ్ల' తో కాంగ్రెస్ నేత మట్టా విస్తృత సమావేశం

సత్తుపల్లి, మే 2, (ప్రభాతవార్త):

ఈనెల 13న జరగనున్న ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డి పోటీ చేస్తున్న దృష్ట్యా ఆయనకు పూర్తి స్థాయిలో మద్దతు ఇవ్వాలని సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని తెలుగు తమ్ముళ్లకు జిల్లా కాంగ్రెస్ నేత డా. మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. గురువారం సత్తుపల్లిలోని డాక్టర్ మట్టా దయానంద్ సగృహంలో నియోజకవర్గ పరిధిలోని తల్లాడ, కల్లూరు,పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులతో నియోజకవర్గ స్థాయిలో విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డా. మట్టా దయానంద్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన డా. మట్టా రాఘమయి దయానంద్ గెలుపు కోసం ప్రత్యేకంగా కృషి చేసి నియోజకవర్గంలో మంచి మెజార్టీతో గెలిపించారని, ఈ సందర్భంగా అందరికీ పేరు పేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదే స్ఫూర్తితో ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డి విజయం కోసం గట్టిగా కృషి చేసి గెలిపించే విధంగా పూర్తి సహాయ, సహకారాలు అందించాలని డా. దయానంద్ తెలుగుతమ్ముళ్లను కోరారు. ఆనాడు మీరు కోరుకున్న విధంగానే ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన ఆరు వాగ్దానాలలో ఇప్పటిదే ఐదు వాగ్దానాలు అమలు చేయడం జరిగిందని, ఆ పథకాలను రాజకీయ పార్టీలకు అతీయుతంగా అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా ఖమ్మం ఎంపిగా రఘు రామరెడ్డిని గెలిపిస్తే రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత సోనియమ్మకు ఎంపిని కానుకగా ఇచ్చి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందామని ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లను కోరారు. డా. మట్టా దయానంద్ సూచనల మేరకు రానున్న ఎన్నికల్లో రఘురామరెడ్డి గెలుపు కోసం గతంలో ఎమ్మెల్యే గెలుపు కోసం ఎలా కృషి చేసామో అదే తరహాలో ఎంపి అభ్యర్థి ఆర్ఆర్ఆర్ గెలుపు కోసం కూడా సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలుగు తమ్ముళ్లు డా. మట్టా దయానంద్‌కు హామీ ఇచ్చినట్లు తెలుగు తమ్ముళ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బొంతు శ్రీనివాసరావు, రూరల్ మండలం బండారు చిన బాబు, టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మోరంపూడి రవి, వేంసూరు మండల పార్టీ అధ్యక్షుడు తక్కెళ్లపాటి వెంకటేశ్వరరావు, కల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు భూనోత్ చిట్టిబాబు, తల్లాడ మండల పార్టీ అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షుడు యలమర్తి నాగాంజనేయులు, టీడీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోట సత్యనారాయణ,





ఆ పార్టీ నాయకులు కాకర్ల రంగారావు, జాస్తి శ్రీనివాసరావు, ఎం. నాగార్జున, కంచర్ల వెంకటేశ్వరరావు, సమయవంతుల శ్రీనివాసరావు, జె. పాపారావు, నియోజకవర్గంలోని పలు మండలాల నుండి సమావేశంలో పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుళ్ల నర్సింహారావు, ఉడతనేని అప్పారావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, ఎండి. కమల్‌పాషా, బత్తుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో పలువురు చేరిక :–**


సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు నగర్ 10వ వార్డులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాల వారు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. మట్టా దయానంద్ ఆధ్వర్యంలో గురువారం పలు కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, చల్లగుళ్ల నర్సింహ్మారావు, కౌన్సిలర్ కంటె నాగలక్ష్మీ , మండపాటి పద్మజ్యోతి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబుల ఆధ్వర్యంలో వారంతా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారందరినీ డాక్టర్ మట్టా దయానంద్ సాధరంగా ఆహ్వానించి మూడు రంగుల జెండా కప్పారు.

# నిలిచిన మిషన్ భగీరథ నీరు

## - ఇబ్బందులు పడుతున్న నాలుగు మండలాల ప్రజలు..

కల్లూరు, మే 2, (ప్రభాతవార్త)

కల్లూరు మండలం పుల్లయ్య బంజర వద్ద మిషన్ భగీరథ పైపు లైను పగిలిపోవడంతో కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు మండలాలకు నీరు సరఫరా నిలిచిపోవడంతో ఆయా మండలాలకు చెందిన ప్రజలు గత రెండు రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. అసలే ఎండాకాలం ఆపై నిత్యం అవసరం ఉండే ఈ కాలంలో నీరు





లేనందున ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా మండలాలకు చెందిన ప్రజలు తెలుపుతున్నారు. సుమారుగా 50 వేల మందికి అందించే మిషన్ భగీరథ నీరు అందకపోవడంతో ఆ శాఖ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు పగిలిన చోటే పగలడంతో



శాశ్వతమైన మరమ్మత్తులకు అవకాశం లేనందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా ఉన్న పంచాయితీ ప్రత్యేక అధికారులు, స్థానికంగా ఉన్న మంచినీటి మోటారు, బోర్ల సహాయంతో ప్రజలకు తాత్కాలికంగా నానా అవస్థలతో అందిస్తున్నట్లు తెలుపుతున్నారు. ఇప్పటికైనా శాశ్వతమైన మరమ్మత్తులు చేసి మంచినీటిని అందించాలని, నాలుగు మండలాల ప్రజలు మిషన్ భగీరథ శాఖ అధికారులను కోరుతున్నారు.

## ఆర్జేసి విద్యార్థులకు ఎన్‌సిసి బి సర్టిఫికేట్ అందజేత

## అభినందించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

ఖమ్మం విద్యావిభాగం, మే 2, (ప్రభాతవార్త):

ఖమ్మం ఆర్జేసి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎన్‌సిసి బి సర్టిఫికేట్ అందుకున్నారు.ఎన్‌సిసి విభాగంలో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి వివిధ పరీక్షల్లో విజయం సాధించినందుకు ఈ సర్టిఫికెట్లు లభించాయి. ఖమ్మం 11 ఆంధ్రా బెటాలియన్‌లో జరిగిన ప్రతిభా పరీక్షల్లో విద్యార్థులు సర్టిఫికెట్లు సాధించారు కాగా సదరు విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించడం అభినందనీయం అన్నారు. తమ కళాశాలలో విద్యతో పాటు విద్యార్థులకు ఎన్‌సిసి వంటి వాటిలో శిక్షణ ఇస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా యాజమాన్యం, అధ్యాపక బృందం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీపతి, కళాశాల ఎన్‌సిసి ఇంచార్జి గౌతమి పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్నాం టీం ఔదార్యం

చర్ల, (ప్రభాతవార్త):

మీ కోసం మేమున్నాం టీం తన ఔదార్యాన్ని చాటుకున్న మండల వాసుల మన్ననలు పొందుతున్న విషయం విధితమే. కాగా గురువారం ఓ అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సహాయం చేసి అండగా ఉండి ఆదర్శంగా నిలిచారు. మండలంలోని సత్యనారాయణపురంకి చెందిన రజితకు తలపై గడ్డ వచ్చి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో సర్జరీ చేయగా, తర్వాత ఇన్ఫెక్షన్ కారణంగా మొఖం వాపు వచ్చి, ఎడమ చేయి పడిపోవడంతో సమస్య తిరగ పెట్టడం జరిగింది. తదుపరి చికిత్సకు హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. భర్త చనిపోయి, ఇద్దరు చిన్న పిల్లలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరి ఆరోగ్యం కుదుటపరిచి, కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలని మీసకోసం మేమున్నాం టీం తరపున ఫండ్ రైజింగ్ పోస్టు ద్వారా పలువురి దాతల నుండి సేకరించిన రూ.20వేల ఆర్థిక సహాయాన్ని గురువారం మేమున్నాం కార్యాలయంలో సభ్యులు గొట్టిపాటి శ్రీనివాసరావు, దొడ్డి తాతారావుల చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. రజిత ఆరోగ్యం త్వరగా కుదుటపడి, కుటుంబం చల్లగా ఉండాలని చైర్మన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో తాండవ రాముడు, దొడ్డి సూరిబాబు, కొమరవరపు రవి, బొంతు సన్నీ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం



కల్లూరు, మే 2, (ప్రభాతవార్త)

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ గురువారం రాత్రి మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామపంచాయితీలో పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నియు పార్టీకి మెజార్టీ తీసుకువస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. జరిగిన పది సంవత్సరాల్లో ప్రభుత్వం కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, పుల్లయ్య బంజర్‌లో ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని హామి ఇవ్వడం జరిగిందని, పార్లమెంట్ ఎలక్షన్ అయిన వెంటనే పుల్లయ్య బంజర్ నుండి ఇంటర్నల్ రోడ్డు మంజూరు చేస్తామని, మనకు ముగ్గురు మంత్రులు ఉన్నారని, అన్ని పథకాలు మన ఊరికే మన ముందుకే వస్తాయని హామి ఇచ్చారు. అలాగే ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని లింగాల, తూర్పులోకారం, పడమర లోకారం తదితర గ్రామాల్లో దయానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, పాపబత్తిని నగేష్, పెద్ద బోయిన శ్రీనివాసరావు, లక్కినేని రమేష్, భుక్య శివకుమార్ నాయక్, రాచబంటి శ్రీనివాసరావు, బుర్రి వీరయ్య, రంగు లక్ష్మణరావు, తాండు రాములు, పుచ్చకాయల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక



రఘునాథపాలెం, మే 2, (ప్రభాతవార్త):

రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్, చేనేత,జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో గురువారం వివిధ పార్టీలకు చెందిన పెద్ద ఎత్తున ఆ పార్టీలకు స్వస్తి పలికి కాంగ్రెస్‌లో చేరారు. రఘునాథపాలెం మండలం రాంక్యా తండ గ్రామంలో ప్రముఖ కాంగ్రెస్ నాయకులు తేజావత్ వెంకన్న ఆధ్వర్యంలో బారసా సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ గూటికి చేరారు. వారందరికి మంత్రి తుమ్మల మెడలో కండువాలు వేసి స్వాగతించిన అనంతరం మాట్లాడుతూ పార్టీ, ప్రభుత్వ పరంగా తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఇంచార్జిలు జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మలీదు జగన్, మాజీ సర్పంచ్ కేతోతు సక్రు, గ్రామశాఖ కార్యదర్శి బోడ బాబు, ప్రముఖ నాయకులు వాంకుడోత్ నంద, భూక్య కిషోర్, కేలోతు సక్రు, కేలోతుజార్జి, భూక్య కిషోర్, తేజావత్ మనియా, బాల్‌సింగ్,శివలాల్, రమేష్, రామయ్య పాల్గొన్నారు.



# రామకృష్ణాపురంలో వైభవంగా బూడియా బాపు జాతర



కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో బూడియా బాపు బాలాజీ జాతరను ఆంగోత్ రమేష్ సాధు ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు. జాతరను పురస్కరించుకొని సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, బోగ్ భండారో నిర్వహించారు. కోలహాలంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ జాతర మహోత్సవంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, బోడేపూడి ట్రస్ట్ అధినేత బోడేపూడి రాజా, ఎమ్మెల్యే సోదరుడు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్, అజ్మీర హరినాయక్‌లు పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులు, గిరిజనులు, గ్రామస్తులు విరివిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంగోత్ రమేష్ సాధు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత జీవనం అలవర్చుకోవాలని కోరారు. ఆధ్యాత్మికత జీవనం మానవాళి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. జాతరలో విరివిగా పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 1600ల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ రమేష్ సాధుతోపాటు భూక్యా నందు సాధు, భూక్య రోహిత్, జర్పల భాస్కర్, సుమన్ నాయక్, ఆంగోత్ మంగీలాల్, ఉపాధ్యాయుడు ఆంగోత్ రమేష్, భూక్య శ్రీను నాయక్, గండు సాగర్, కొర్రా రాములు, అజ్మీర భద్రు, భూక్యా సీతారాములు తదితరులు పాల్గొన్నారు. తొలుత హాజరైన ప్రతినిధులకు రమేష్ సాధు శాలువా కప్పి సత్కరించారు.

# హామీలను అమలు చేయని కాంగ్రెస్ పై ప్రజలు తిరగబడాలి

## -ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్ది నామా పిలుపు





నేలకొండపల్లి, మే 2 ప్రభాతవార్త:
ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు తిరగబడాలని ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్ది నామా నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సభలో బిఆర్ఎస్ అభ్యర్ది నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్‌ను ప్రజలు నిలదీయాలని ఆయన చెప్పారు. రైతు భరోసా, తులం బంగారం, రుణమాఫీ, ఇతర హామీలు అమలు చేసిన తర్వాతనే ఓట్లు అడగాలని కాంగ్రెస్ వారిని ప్రజలు ఎండగట్టాలని ఆయన చెప్పారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే తనను గెలిపిస్తే మరింతగా అభివృద్ధి పనులు చేస్తానని ఆయన చెప్పారు. నేను రైతు బిడ్డను, ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వాడిని, ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని, నేను పక్కా లోకల్‌వాడినని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని ఆయన కోరారు. పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో తనకు అన్యాయం జరిగిందని ఆయన చెప్పారు. నాకు అన్యాయం జరిగిందని ప్రజలు భావిస్తే బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్ది నామా నాగేశ్వరరావుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన చెప్పారు. నామా నాగేశ్వరరావుకు ఓటు వేస్తే నాకు ఓటు వేసినట్లేనని ఆయన చెప్పారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ స్దానికుడైన బిఆర్ఎస్ అభ్యర్ది నామా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి-3 ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, కాసాని నాగేశ్వరరావు, నెల్లూరి లీలాప్రసాదు, చెరువు నర్సింహరావు, పగిడిమర్రి అజయ్, యాతాకుల భాస్కర్, భూక్య సుధాకర్, కోటి శ్రీనివాసరావు, అనగాని నర్సింహరావు, కుండా శ్రీనివాసరావు, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు, పిన్నబోయిన కోటేశ్వరరావు, మస్తాన్, లింగం యలమంద, దాసరి ఉదయ్, పగిడికత్తుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
రాబోవు పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిర్భయంగా స్వచ్ఛందంగా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని పాల్వంచ సీఐ వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా సారపాక ప్రధాన కూడలిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం తమ బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఎస్ఐ సుమన్, నాగ బిక్షంలతో పాటు నాలుగురు ఎస్సైలు, 15 మంది సీఆర్పిఎఫ్ సిబ్బంది, 10 టీఎస్ఎస్‌పీ సిబ్బంది, 10 మంది కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఛత్తీస్‌ఘఢ్ ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరి హత్య

## -తెర్రం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

చర్ల ప్రభాతవార్త:
ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో బీజాపూర్ జిల్లా తెర్రం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరు గ్రామస్తులను మావోయిస్టులు దారుణంగా హత్యచేసారు. చుత్వాసి గ్రామానికి చెందిన మడివి జోగా, మాండవి హంగలను బుధవారం రాత్రి గ్రామ శివారులోని అటవి ప్రాంతంలోకి తీసుకెల్లి వారిద్దరినీ హతమార్చారు. సంఘటన ప్రాంతంలో హత్యకు గల కారణాలను వివరిస్తూ లేక వేసారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి తెర్రం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం చల్లూరు శివాలయంలో ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణన కుమార్ రెడ్డి గెలవాలని గురువారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాజాపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్, సీనియర్ నాయకులు భీమగాని బాల్ నరసయ్య, మునిగడప కనకయ్య, మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, సీనియర్ నాయకులు శాగ నవీన్, బడే రామచందర్, గ్యార రాములు, కొండపాక మధు, సిధారపు మహేందర్, పోతరాజు మల్లేశం, బత్తిని సత్యనారాయణ, బడే కరుణాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నంగునూరి మనీ గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షులు పల్లెపాటి ప్రవీణ్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు బడే రేవంతన, యూత్ కాంగ్రెస్ నాయకులు వర్కల కార్తీక్, సిదారపు భరత్, అనిల్ కుమార్, గణపురం సాగర్, పూజారి శంకుభద్రప్ప పాల్గొన్నారు.

# బాలమ్మ కుటుంబానికి ప్రజా సేవ సమితి సాయం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం చల్లూరులో గుంటి బాలమ్మ మృతి చెందగా గురువారం ప్రజా సేవా సమితి అధ్యక్షుడు మాటూరు శ్రీనివాస్ గౌడ్, సేవ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలిపారు. సేవ సమితి నుండి వారికి 50 కేజీల బియ్యం అందజేశారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ కాంగ్రెస్‌లో చేరిక



నేలకొండపల్లి, మే 2 ప్రభాతవార్త:
నేలకొండపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల నాయకుడు రాయపూడి నవీన్ గురువారం ఖమ్మం లోని పొంగులేటి క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తన అనుయాయులతో కల్సి కాంగ్రెస్ పార్టీలో చేరిన రాయపూడి నవీన్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ ఎస్‌లో చేరిన రాయపూడి నవీన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరటం తన సొంత ఇంటికి చేరినట్లున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-1 బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కాసాని సతీష్, కాసాని చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బిక్షం మృతి తీరని లోటు



కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:
పరిమిశెట్టి బిక్షం మృతి తీరని లోటు అని మాజీ జడ్‌పిటిసి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలం రాయిగూడెంలో గ్రామంలో పరిమిశెట్టి బిక్షం దశదిన కార్యక్రమంలో గురువారం పాల్గొని ఆయన నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. బిక్ష మృతి తీరని లోటని, వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిమిశెట్టి ఎల్లయ్య, పరిమిశెట్టి సాంబయ్య, పరిమిశెట్టి రామారావు, వీరయ్య, రవి, కిషన్, మంగ్య, బిక్షం, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బీజేపీ ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలంలో గురువారం బీజేపీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. రఘునాథపురం గ్రామంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసమే 117, 118 బూతులలో గడప గడప తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, దాచేపల్లి రాజు, బురుగు శేఖర్ రెడ్డి, గుజ్జ రామచంద్ర, గోరింకల పాండు, మార్గ నరేందర్, బూరల శ్రీనివాస్, భోగపాండు, చందు, కటకం నగేషన, భీమనపల్లి రమేష్, గొట్టిపాముల శ్రీనివాస్, శెట్టి అశోక్, మంగళపల్లి వెంకటేష్, వీరందరూ ప్రచారంలో పాల్గొన్నారు. రాజాపేట మండల కేంద్రంలో వీరందరూ ప్రచారంలో పాల్గొన్నారు. బూర నర్సయ్య గౌడ్ గెలుపులో భాగంగా ఉపాధి కూలీల వద్ద ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరి అశోక్ గౌడ్, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, మే2 - ప్రభాతవార్త:**
ఓటర్లు ప్రశాంత వాతావరణలో వారి ఓటుహక్కును వినియోగించుకునేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎన్నికల సీనియర్ డిప్యూటి కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. ఆయన గురువారం న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ రోహిత్‌రాజ్, వ్యయ పరిశీలకులు రామ్‌కుమార్ గోపాల్ ఐఆర్ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితిష్‌వ్యాస్ మాట్లాడుతు ఎన్నికల విధులను పారదర్శకతతో నిర్వహించాలన్నారు. ఎన్నికల అధికారులు అన్ని రాజకీయ పార్టీలకు సమదూరాన్ని పాటించాలని సూచించారు. తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతో వ్యవహారించాలన్నారు. అభ్యర్థులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయన్నారు. ఈవీఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీ ర్యాండమైజేషన్‌ను పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌ను కేటాయించాలన్నారు. హోంఓటింగ్ ప్రక్రీయను మే8 నాటికి పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటర్ల వివరాలను ఎన్నికల అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను వందశాతం పంపిణి చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, వసతులను కల్పించాలన్నారు. సకాలంలో పోలింగ్‌ను ప్రారంభించాలని, మాక్ పోలింగ్‌ను నిర్వహించాలన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్‌లో కీలకపాత్రను పోషించాలని, ఈవీఎంలు మోరాయిస్తే నూతన ఈవీఎంల ఏర్పాటులో పాలించాల్సిన నిబంధనలపై అధికారులకు శిక్షణను అందించాలన్నారు. పోలింగ్‌రోజున జిల్లా కేంద్రాల్లో నిపుణులైన అధికారులతో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్



కేంద్రాల వద్ద ఓటరు సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరుగకుండా పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. సీ విజిల్‌యాప్‌కు తగిన ప్రచారం, ప్రాచుర్యాన్ని కల్పించాలన్నారు. పోలింగ్‌శాతం పెరిగేలా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఫ్లయింగ్‌స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్, వీడియో సర్వేలైన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణికి అవకాశం లేకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతు.. జిల్లాలో 71శాతం ఓటరు స్లిప్పులను పంపిణీ పూర్తిచేశామన్నారు. మిగిలిన ఓటర్లకు పంపిణి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. నూతనంగా జిల్లా కేటాయించిన 1700 బ్యాలెట్ యూనిట్లను రెండురోజుల్లో ర్యాండమైజేషన్ పూర్తిచేసి అన్ని నియోజకవర్గాలకు కేటాయించడం జరుగుతుందన్నారు. ఎటువంటి ప్రలోభాలకు అవకాశం లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. సీ విజిల్, 1950 టోల్‌ఫ్రీ నంబర్లకు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ మాట్లాడుతు.. ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా నిరంతరం తనిఖీలను నిర్వహిస్తున్నామన్నారు. డబ్బు, మద్యం, పంపిణికి అవకాశం లేకుండా గట్టి వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమావేశం అనంతరం ఎన్నికలఅధికారులతో వ్యయ పరిశీలకులు రామ్‌కుమార్ గోపాల్ ఐఆర్ఎస్ మాట్లాడుతు చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని సునిశిత పరిశీలన చేయాలన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎంసీసీ, ఎఫ్ఎస్‌టీలు ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలపై నివేదికలను అందజేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో డబ్బు, మద్యం, తదితర వస్తువులు పట్టుబడిన సందర్భంలో వీడియో రికార్డింగ్ చేయాలన్నారు. రాజకీయ పార్టీల సమావేశాలు, బ్యానర్లు తదితర సామాగ్రిపై వీడియో సర్వేలైన్స్ టీం రికార్డు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఓలు ప్రతీక్‌జైన్, వేణుగోపాల్, మధు, దామోదర్‌రావు, కాశయ్య, ఎలక్షన్ సూపరింటెండెంట్ దారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాకు రాక...

### సీఎం సభను విజయవంతం చేయండి

**కొత్తగూడెం, మే 2 - ప్రభాతవార్త:**



ఈ నెల 4వ తేదీన శనివారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాకు విచ్చేయు చున్నారని, ఆయన సభను జయప్రదం చేయాలని ఐఎన్‌టీ యూసీ నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా జరిగిన సమావేశంలో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ త్యాగరాజు, ఏరియా, కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, పీతాంబరంలు పాల్గొని మాట్లాడారు. శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో సీఎం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని అన్నారు. అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని జరిగే బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉమ్మడి జిల్లాల శాసనసభ్యులు పాల్గొంటారని అన్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఆల్బర్ట్, కాలం నాగభూషణం, బత్తుల సత్యనారాయణ, అభిషేక్, మహేష్ కుమార్, తిరుపతిరావు, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, సాగర్, పోషం శ్రీనివాస్, లక్ష్మణ్‌రావు, విప్లవ్, శెట్టిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణయాధికారం మహిళా ఓటర్లదే

**కొత్తగూడెం కలెక్టరేట్, మే1 - ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటముల నిర్ణయాధికారం మహిళలది కనిపిస్తుంది. గత ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల జిల్లా ఓటర్ల గణాంకాలను అధికారికంగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల గణాంకాల్లో మహిళల సంఖ్యలో ఒకింత పెరుగుదల కనిపించింది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ మహిళా ఓటర్లు సంఖ్యలో పెరుగుదల కనిపించడం విశేషం. ఒక దశలో భ్రూణహత్యల కారణంగా జనాభాల బాలికల సంఖ్యలో తగ్గుదల ఆందోళనను రేకెత్తించింది. ఎప్పటికప్పుడు ప్రభుత్వ యంత్రాంగాలు తీసుకున్న చర్యలు, సాంకేతిక, సమాచార యుగంలో వచ్చిన మార్పులు కారణంగా సమాజం ఆ రుగ్మతల



నుంచి బయటపడినట్లు కనిపిస్తుంది. మహిళా ఓటర్ల సంఖ్య పెరిగిన నేపథ్యంలో వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారాలు లభించడంతో పాటు అన్నిరంగాల్లో వారికి మరిన్ని అవకాశాలు, ప్రాధాన్యతల పట్ల ఆశాభావం వ్యక్తమవుతుంది. జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 9,88,238 కాగా, వారిలో పురుష ఓటర్ల సంఖ్య 4,79,626, మహిళా ఓటర్ల సంఖ్య 5,08,550, మూడోవర్గం (ట్రాన్స్‌జెండర్స్) 62, స్త్రీ, పురుష ఓటర్ల సంఖ్య మధ్య వ్యత్యాసం 28,924గా కనిపించింది.

**జిల్లాలో ఓటర్ల గణాంకాలు ఇలా ఉన్నాయి. (15.03.2024 వరకు)**

| నియోజకవర్గం | పురుషులు | మహిళలు | వ్యత్యాసం |
|---|---|---|---|
| పినపాక | 99,886 | 1,03,899 | 4,013 |
| ఇల్లెందు | 1,09,888 | 1,15,205 | 5,317 |
| కొత్తగూడెం | 1,19,477 | 1,27,979 | 8,502 |
| అశ్వరావుపేట | 77,381 | 81,786 | 4405 |
| భద్రాచలం | 72,994 | 79,681 | 6687 |
| మొత్తంః | 4,79,626 | 5,08,550 | 28,924 |



## అదనపు ఈవీఎంల తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, మే 2, ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అదనపు ఈవిఎంల ఫస్ట్ లెవల్ తనిఖీని గురువారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ విపి గౌతమ్ పరిశీలించారు. నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఈవిఎం వివిప్యాట్ల గోడౌన్‌లో చేపట్టిన అదనపు ఈవిఎంల ఫస్ట్ లెవల్ తనిఖీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో 35మంది అభ్యర్దులు పోటీలో ఉన్నట్లు, నోటాతో కలిపి 36 అవుతున్నాయని అన్నారు. ఒక్కో బ్యాలెట్ యూనిట్‌లో 16 మంది అభ్యర్దులకు అవకాశం ఉన్నందున, ఎన్నికల నిర్వహణకు 3బ్యాలెట్ యూనిట్‌ల అవసరం ఉందన్నారు. ఇందుకై అదనపు ఈవిఎంలను సిద్దం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈవిఎం గోడౌన్‌లో ఉన్న వైరా ఆసెంబ్లీ సెగ్మెంట్‌కు చెందిన 252 బ్యాలెట్ యూనిట్లు, 252 కంట్రోల్ యూనిట్లు అదనంగా కేటాయించిన 2200 బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ తనిఖీలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బుధవారం నుండి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**ఖమ్మం, మే2, ప్రభాతవార్త:**



ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్య సాధనకు ప్రణాళికబద్దంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. ఎస్ఎస్‌సి 2024 వార్షిక ఫలితాలలో 10కి 10జిపిఎ సాధించిన 16 మంది ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్దులను గురువారం నూతన కలెక్టరేట్‌లో విద్యాశాఖచే నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, విద్యార్దులను అభినందించి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దులను వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి వారు ఎంచుకున్న లక్ష్య సాధనకు సహకరించాలన్నారు. విద్యార్దులు పరీక్షకు ఎలా సంసిద్దమయ్యారు, వారి కుటుంబ నేపథ్యం వారి భవిష్యత్ ప్రణాళికలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్దులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆ లక్ష్య సాధనకు తగిన ప్రణాళికను సిద్దం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. దీనికోసం విద్యార్దులకు జిల్లా విద్యాశాఖ తరపున తగిన మార్గ దర్శనం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దులు వారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు.

## మూడున్నర లక్షల విలువైన గంజాయి స్వాధీనం

**క్రైం ఖమ్మం, మే 2, ప్రభాతవార్త:**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణకు ఖమ్మం రైల్వే పోలీసులు మెరుపుదాడులు నిర్వహించి సుమారు 3.50లక్షల విలువ చేసే గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. ఖమ్మం జిఆర్‌టి స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో జిఆర్‌పి సిఐలు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి వివరించారు. సికింద్రాబాద్ డివిజన్ క్రైం డిటెక్టవ్ బృందం ఖమ్మం ఆర్‌పిఎఫ్ జిఆర్‌పి అధికారులు సిబ్బంది సంయుక్తంగా మహిళల్లో తనిఖీలు నిర్వహించిన సందర్భంగా కొణార్క్ రైల్లో ఈ గంజాయి పట్టుబడింది. విజయవాడ నుంచి ఖమ్మం వెళ్లే కొణార్క్ రైలు బోగిలో రెండు లగేజి బ్యాగెజిలను గుర్తించి అనుమానంతో తనిఖీ నిర్వహించగా 14కేజిల గంజాయి లభ్యమైంది. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టినట్లు సిఐ తెలిపారు. ఈ బృందంతో రైల్వే పోలీసులు శ్రీనివాసరావు, గురవయ్యా, రఘురామరావు, ప్రవీణ్‌కుమార్, మక్బూల్ హుస్సేన్, అబ్దుల్లా, శ్రీను నాయక్ పాల్గొన్నారు.